పాలిసెట్-2023 ఫలితాలలో "విశ్వం" సంచలన విజయం

విశాలాంధ్ర - తిరుపతి: స్థానిక వరదరాజా నగర్ లోని విశ్వం విద్యా సంస్థల నందు 2023వ సంవత్సరం పాలిటెక్నిక్ ఎంట్రెన్స్‌కు శిక్షణ పొందిన విద్యార్థులు 100 శాతం అర్హత సాధించడంతో పాటు జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకులను సొంతం చేసుకుని విశ్వం విద్యా సంస్థలకు తిరుగులేదని నిరూపించారు. ఏ.చరిత శ్రీ(4981920) 119/120 మార్కు లతో జిల్ల స్థాయి ప్రథమ ర్యాంకు, ఎం.సంజన రెడ్డి(6121254) 117/120 మార్కులతో జిల్ల స్థాయి ద్వితీయ ర్యాంకు,పీ.మొహమ్మద్ తాలిబ్(5361075) 113/120 మార్కులతో జిల్ల స్థాయి తృతీయా ర్యాంకు లతో పాటు ఎం.భువనేశ్వర్ రెడ్డి 104/120 మార్కులు, ఎస్.వెంకట ముకేష్ 100 మార్కులు, కే.లక్ష్మణ్ వర్మా,సి.శ్రావణి, ఈ.దివ్యా, జీ.లహరి, బీ.భువనేశ్వరి, బీ.సిద్దార్థ, తనూజా,భాను ప్రకాష్,మహిదర్, దీక్షిత, నరసింహ తదితరులు జిల్లా స్థాయిలో ఉత్తమ ర్యాంకులను సాధించారు, సబ్జెక్టుల వారీగా మాథ్స్‌లో 50/50,ఫిజిక్స్ లో 40/40 మరియు కెమిస్టరీ లో 30/30 మార్కులతో ప్రభంజనం సృష్టించారు. విశ్వం విద్యా సంస్థల అధినేత, కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు యన్.విశ్వ నాథ్ రెడ్డి మాట్లాడు తూ పోటీ పరీక్ష ఏదైనా విశ్వం విద్యార్థులకు రాష్ట్ర స్థాయి మొదటి ర్యాంకు సాధించడం ఆనవాయి తీగా మారింద న్నారు. స్ఫూర్తిదాయకమైన విద్యను అందిస్తూ విజయ సాధనకు తోడ్పడటం "విశ్వం" విద్య సంస్థలకు సాధ్యం అని తెలియజే శారు. ఈ కార్యక్ర మంలో విశ్వం విద్యా సంస్థల అకడమిక్ డైరెక్టర్ యన్.విశ్వచందన్ రెడ్డి, కరస్పాండెంట్ తులసి విశ్వనాథరెడ్డి,ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొని విద్యార్థుల్ని అభినందించారు

నత్త నడకన నాడు-నేడు పనులు

నెలలు గడుస్తున్నా పూర్తికాని వైనం



విశాలాంధ్ర-తొట్టంబేడు : తొట్టంబేడు మండలంలో నాడు-నేడు రెండవ దశ పనులు నత్త నడకన సాగుతున్నాయి. భూమి పూజ నెలలు గడుస్తున్నప్పటికీ పనులు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారాయి. ఇప్పటివరకు చేసిన పనులకు బిల్లులు చెల్లించక పోవడంతో ఈ దుస్థితి ఏర్పడిందనే విమర్శ బలంగా ఉంది. గత ఏడాది నుంచి రివాల్వింగ్ ఫండ్ కూడా జమ కాకపోవడంతో పాఠశాల కమిటీల్లో నిరుత్సాహం నెలకొంది. పనులు శరవేగంగా సాగుతున్నాయని అధికారుల ప్రకటనలకు... క్షేత్రస్థాయిలో పనులకు పొంతన ఉండటం లేదు. ఇందుకు సంబంధించి వివరాలు పరిశీలిస్తే... తొట్టంబేడు మండలం పూడి ఉన్నత పాఠశాలలో రెండవ దశ నాడు-నేడు పనులకు రూ.50లక్షలు మంజూరు చేసినట్లు అధికారులు ప్రకటించారు. వైసీపీ మండల ఇంచార్జ్ బియ్యపు పవిత్రారెడ్డి ఈ పనులకు ఆరు నెలల కిందట భూమి పూజ చేశారు. ఆ తరువాత ఇక్కడ నాడు-నేడు పనులు ప్రారంభించారు. అరకొరగా పనులు చేసి అర్థాంతరంగా వదిలేశారు. నూతన భవనం కోసం భూమి పూజ చేసిన ప్రదేశాన్ని మట్టితో పూడ్చేశారు. పాఠశాల ఆవరణ మొత్తం ఇసుక, రాళ్లు, దుమ్ము ధూళితో నిండిపోయింది. విద్యార్థుల కోసం నిర్మిస్తున్న మరుగుదొడ్లు కూడా అసంపూర్తిగా మిగిలి పోయాయి. ఇకనైనా అధికారులు, ప్రధానోపాధ్యాయులు చొరవ తీసుకుని యుద్ధ ప్రాతిపదికన నాడు-నేడు పనులు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

4జి సర్వీసులు ఇవ్వకుండా ప్రైవేట్ ఆపరేటర్లకు 5జి సర్వీసులు

విశాలాంధ్ర- తిరుపతి :అంబేద్కర్ భవన్ నందు నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికం ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా మహాసభలో జరిగినది ఈ మహాసభలో కామ్రేడ్ ఆర్ రఘుపతి అధ్యక్షతన జరిగినది సర్కిల్ కార్యదర్శి కామ్రేడ్ అంజయ్య ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు వారు మాట్లాడుతూ ఉద్యోగులు ఏరుకుంటున్న పెండింగ్ సమస్యలు ఎడల మేనేజ్మెంట్ వైఖరి 4జి సర్వీసెస్ మొదలగు వాటి గురించి వివరించారు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ మాట్లాడుతూ బిఎస్ఎన్ఎల్ ను కేంద్ర ప్రభుత్వం అనగదొక్కాలని కారణంగానే 4జి సర్వీసులు ఇవ్వకుండా ప్రైవేట్ ఆపరేటర్లకు 5జి సర్వీసులు కొనసాగుతున్నదని వీటిని ఎదుర్కొనే ఒక ట్రేడ్ యూనియన్ ఏఐటీయూసీ మాత్రమేనని మీ బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు పట్ల అన్నివేళలా వారికి కావలసిన కార్మిక చట్టాలను సంపాదించి ఇవ్వడమే లక్ష్యమని మీకు ఎల్లప్పుడూ అండదండలు కొనసాగుతుందని వివరించారు పెన్షన్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి సౌందర్య రాజన్గారు మాట్లాడుతూ బిఎస్ఎన్ఎల్ పెన్షన్ దారులు ఎదుర్కొంటున్న సమస్యల మీద సుదీర్ఘంగా మాట్లాడారు ఈ కార్యక్రమమునకు ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు కర్లపూడి గోవిందస్వామి నెల్లూరు జిల్లా కార్యదర్శి జిలాని 50 మంది డెలిగేట్లు హాజరైనారు తరువాత కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగినది జిల్లా అధ్యక్షులుగా కామ్రేడ్ గుర్రప్ప జిల్లా కార్యదర్శిగా ధనంజయుడు ఫైనాన్స్ సెక్రటరీగా కొమ రేషన్ చీఫ్ అడ్వైజర్ గా కర్లపూడి గోవిం దస్వామి సహాయ కార్యదర్శిగా చంద్రమోహన్ రెడ్డి ఇంకను 12 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది వీరికి ఏఐటీయూసీజిల్లా తరఫున ప్రత్యేక అభినందనలు తెలియ జేస్తున్నాం ఇట్లు కర్లపూడి గోవిందస్వామి ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతి జిల్లా.

టిడిపి అన్నదానం కేక్ కటింగ్

విశాలాంధ్ర - వెంకటగిరి : శనివారం నాడు యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ 40వ పుట్టిన రోజు సందర్భంగా జ్యోతిమహల్ థియేటర్ నందు సింహాద్రి సినిమా స్పెషల్ షో అనంతరం వెంకటగిరి నందమూరి ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో థియేటర్ వద్ద ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ మరియు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇంఛార్జీవర్యులు శ్రీ కురుగొండ్ల రామకృష్ణ లిఈ కార్యక్రమంలో వీరితో పాటు వెంకటగిరి టౌన్, రూరల్ మండలాల అధ్యక్షులు శ్రీరామదాసు గంగధర్, పప్పు చంద్రమౌళి రెడ్డి, తిరుపతి పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి పులుకొల్లు రాజేశ్వరరావు, తిరుపతి పార్లమెంట్ వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి పునుగోటి విశ్వనాథం, తిరుపతి పార్లమెంట్ కార్యదర్శి మగ్గం వెంకటా చలం, తిరుపతి పార్లమెంట్, నియోజకవర్గ, పట్టణ, రూరల్ తెలుగు యువత,ఐటీడీపీ, %ఒచీూఖీ%, ముస్లిం మైనారిటీ నాయకులు, జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు, నందమూరి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

దళితుల భూమి ఆక్రమణపై తహసీల్దార్‌కు కెవిపిఎస్ వినతి

విశాలాంధ్ర - బాలాయపల్లి :మండలంలోని గొట్టికాడు గ్రామానికి చెందిన దళితులు వసంత కుమార్ రమేష్ లకు చెందిన భూమిని అదే గ్రామానికి చెందిన అగ్ర వర్ణాలు వారు పుచ్చలపల్లి హరి, శ్రీనివాసులు రెడ్డి లు దురాక్రమణ చేసారని కేవీపీస్ ఆధ్వర్యంలో శనివారం తహసీల్దార్ శ్రీనివాసులు కు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా కేవీపీస్ నాయకులు మాట్లాడుతూ 25 ఏళ్ల క్రితం ప్రభుత్వం దళితులు కు ఇచ్చిన భూములును భూస్వాములు రాత్రి కి రాత్రే నిమ్మచెట్లు వేయడం దుర్మార్గపు చర్య అని అన్నారు దళితులు భూములు ఆక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో కేవీపీస్ నాయకులు ప్రసాద్ సిపిఎం నాయకులు రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

అధికారంలోకి వస్తే టిడ్కో ఇళ్లు ఉచితం: మాజీ శాసన సభ్యులు

విశాలాంధ్ర - గూడూరు : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే టిడ్కో ఇళ్ళను పూర్తిగా ఉచితంగా అందిస్తామని గృడూరు నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్అన్నారు. శనివారం గూడూరు పట్టణ గమల్లపా లెంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వ హయంలో నారా చంద్రబాబు నాయుడు పేదలకోసం పట్టణ ప్రాంతాలలో టిడ్కో ఇళ్ళను నిర్మించారన్నారు. గూడూరు పట్టణంలో దాదాపు 5103 ఇళ్ళను గాంధీనగర్‌లో బహుళ అంతస్థు భవనాలను నిర్మించారన్నారు. అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఈ ప్రభుత్వం ఆ ఇళ్ళను పేదలకు అందించకుండా కాలయాపన చేస్తోందన్నారు. అధికారంలోకి రాగానే పేదలకు ఆ టిడ్కో ఇళ్ళను పూర్తిగా ఉచితంగా అందిస్తామని చంద్రబాబు ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శీలం కిరణ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి నెలబల్లి భాస్కర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పులిమి శ్రీనివాసరావు, చిల్లకూరు మండలపార్టీ అధ్యక్షులు ఉచ్చూరు వెంకటేశ్వర్లు రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య, యనమల దినేష్, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు బయ్యా మోహన్ రావు, మన్నేపల్లిసుబ్బయ్య,యువతవేములసునీల్,గుండాల సందీప్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ బ్రిజ్‌భూషణ్‌శరణ్ సింగ్‌పై పోక్సో కింద చర్యలు తీసుకోవాలి

- జాతీయ మహిళా సమాఖ్య

విశాలాంధ్ర - తిరుపతి : మహిళా మల్ల యోధులు లైంగిక వేధింపుల కేసులో నిందతుడైన ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ పై పోక్సో, పోష్ చట్టాల కింద చర్య తీసుకోవాలని భారత జాతీయ మహిళా సమాఖ్య(ఎన్ఎఫ్ఐడబ్ల్యు) వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా సమాఖ్య నాయకురాళ్లు మాట్లాడుతూ రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూఎఫ్ఐ) అధ్యక్షుడు, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ ఒలింపిక్ పతక విజేతలు మహిళా మల్ల యోధులు, మైనర్ మహిళా మల్ల యోదోలపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు వచ్చిన ఫిర్యాదులపై ప్రభుత్వం నిర్ద్వంద్వంగా స్పందించడంపై భారత జాతీయ మహిళా సమాఖ్యఆగ్రహం వ్యక్తం చేస్తున్నదన్నారు. ,రెజ్లర్లు భారత ఒలింపిక్ అసోసియేషన్ వారికి అనుబంధంగా ఉన్న ఇతర ప్రభుత్వ ఏజెన్సీలకు ఎంపిపై ఫిర్యాదులు చేశారనే విషయం తనరికి తప్పక తెలిసేవుంటుందని భావిస్తున్నామన్నారు. అయితే అధికారులు మహిళా మల్ల యోధులు చేసిన ఫిర్యాదులను పట్టించుకోకపోవడంతో వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సి వచ్చిందని చెప్పారు. జనవరి 18, 2023న వారు జంతర్ మంతర్ వద్ద తమ బహిరంగ నిరసనను ప్రారంభించారు, కానీ కొన్ని రోజుల తర్వాత న్యాయం జరుగుతుందని సం బంధిత అధికారుల హామీ మేరకు వారు దానిని ఉపసం హరించుకున్నారన్నారు. వారు నెలల తరబడి వేచి ఉన్నా వారికి న్యాయం జరగనందున, 23 ఏప్రిల్ 2023 న, వారు జంతర్ మంతర్ వద్ద తమ నిరసనను పునః ప్రారంభించి నేటికీ కొనసాగిస్తున్నారని, వారి నిరసన ఫలితంగా, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు, ఢిల్లీ పోలీసులు ఎంపీ బ్రిజ్ భూషా శరణ్ సింగ్ పై రెండు ఎఫ్ఐఆర్‌లు, ఒకటి పోక్సో కింద, మరొకటి పోష్ చట్టం కింద దాఖలు చేశారన్నారు. భారతదేశంలోని మహిళల సుదీర్ఘ పోరాటాలు, భయాందోళనలు, పోష్, పోక్సో వంటి చట్టాలను భారత పార్లమెంటు ఆమోదించిందని తెలిపారు. ఈ చట్టాలు, ముఖ్యంగా పోక్సో చట్టం అధికారులు ఫిర్యాదులను స్వీకరించిన వెంటనే, పోలీసులు నిందితులను అరెస్టు చేసి, ఆపై దర్యాప్తు ప్రారంభించాలనే నిబంధనను కలిగి ఉందని, కానీ ఢిల్లీ పోలీసులు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను అరెస్ట్ చేయకుండా పైన పేర్కొన్న చట్టాలలోని తప్పనిసరి నిబంధనలను నేరపూరితంగా ఉల్లంఘిస్తున్నారని, పోరాడుతున్న మల్లయోధులకు న్యాయం నిరాకరిస్తున్నా రని, చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు కనపడుతున్నదని చెప్పారు. అంకితభావం, కృషితో భారతదేశానికి పేరు, కీర్తిని తెచ్చిపెట్టిన మహిళా మల్ల యోధులకే న్యాయ జరగక పోతే సామాన్య మహిళలకు ఎం న్యాయం జరుగుతుందనే భావన సర్వత్రా వ్యక్తమవుతోందన్నారు. నిందితుడు అధికార బలం అండబలంతో పాటు ప్రభుత్వ అండదండలను ఉపయోగించి నేరం నుండి తప్పించుకోవడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయని, మహిళా మల్ల యోధులు పట్ల బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ వ్యవహరించిన తీరుపై అన్ని వర్గాల ప్రజల్లో ఆగ్రహం వ్యక్తం అవుతుందన్నారు. అతని పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ముక్త కంఠంతో డిమాండ్ చేశారు. ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ తక్షణం అరెస్టు చేయాలని, పార్లమెంటు సభ్యునిగా వున్న అతనిని సస్పెన్షన్ చేయాలని, బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను భారత మల్ల యోధులు సంఘం అధ్యక్ష పదవి నుండి తొలగించాలని, అతనిపై వచ్చిన ఫిర్యాదులపై న్యాయ విచారణ, సమయానుకూలంగా, శాస్త్రీయమైన, న్యాయమైన విచారణ, ఆ తర్వాత ఛార్జ్‌షీట్,ఫాస్ట్‌ట్రాక్‌కోర్టుద్వారావిచారణ జరపాలని, పోష్, పోక్సో చట్టాలను సక్రమంగా, ప్రభావవంతంగా అమలు చేయడానికి అవసరమైన అన్ని చర్యలను అత్యవసరంగా తీసుకోవాలని, యంత్రాంగాలను రూపొందించాలనీ,మహిళా మల్ల యోధులుకు న్యాయం చేయాలని భారత జాతీయ మహిళా సమాఖ్యకు అనుబంధంగా వున్న ఆంధ్ర ప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా నాయకులు డిమాండ్ చేశారు.

జర్నలిస్టులకు మా సహకారం ఎల్లపుడు ఉంటుంది: సిఐ

విశాలాంధ్ర - కుప్పం: కుప్పం నియోజకవర్గ ఏ.పీ.యు. డబ్లు.జే ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ఐడి కార్డుల పంపిణీ కార్యక్రమం స్థానిక ప్రెస్ క్లబ్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అర్బన్ పోలీసు స్టేషన్ సి.ఐ శ్రీధర్, ఎస్సై శివకుమార్ లు ముఖ్య అతిథులుగా హాజరై మీడియా సభ్యులకు ఐడి కార్డులు పంపిణీ చేశారు. అర్బన్ సి.ఐ శ్రీధర్ మాట్లాడుతూ జర్నలిస్టు సమాజంలో కీలక పాత్ర పోసిస్తున్నారని వారికి తమ సహకారం ఎల్లపుడు ఉంటుందని అన్నారు. పోలీసులు , మీడియా సమన్వయంతో పనిచేస్తే సమాజంలో మార్పు తీసుకురావచ్చని అన్నారు. ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు కలిసికట్టుగా ఉండటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. కార్యక్రమ అనంతరం మీడియా ప్రతినిధులు సి.ఐ శ్రీధర్, ఎస్సై శివకుమార్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వెంకటాచలం, ఏ.పీ.యు. డబ్లు.జే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సోమశేకర్, కుప్పం ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు ప్రశాంత్, కార్యదర్శి రోహిత్, సీనియర్ జర్నలిస్టులు శివకుమార్ రెడ్డి, శ్రీనాథ్, ఉదయ్, గణేష్, కుమార్, జగన్నాథ్ రెడ్డి, తేజ కిరణ్, చందన్ , మురళి, దయ పాల్గొన్నారు.

'ఉపాధి' చట్టానికి మోదీ ప్రమాదం

అడుగడుగునా నీరుగార్చే కుట్ర: వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దడాల

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం నీరుగార్చేందుకు కుట్ర చేస్తోందని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దడాల సుబ్బారావు అన్నారు. ఉపాధి కూలీలపై ఉన్న సవతి ప్రేమతోనే బడ్జెట్లో భారీగా కోత పెట్టిందని విమర్శించారు. మోదీ చెర నుంచి ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకుందామంటూ శ్రీకాళహస్తి ఆర్డీవో కార్యాలయం ఎదుట వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శనివారం ఉపాధి కూలీలు నిరసనకు దిగారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దడాల సుబ్బారావు హాజంయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉపాధి హామీ పనుల్లో కేవలం వ్యవసాయ కూలీలే కాకుండా చేతివృత్తిదారులు, నిరుద్యోగ యువత పాలుపంచుకుంటోందన్నారు. అయితే మోదీ ప్రభుత్వం భారీ కోతలు పెడుతోందన్నారు. గత ఉపాధి హామీ సంవత్సరానికి బడ్జెట్లో రూ.90 వేల కోట్లు కేటాయించగా... ఈ బడ్జెట్లో కేవలం రూ.60 వేల కోట్లు మాత్రమే కేటాయించిందన్నారు. దేశవ్యాప్తంగా 20 కోట్ల జాబ్ కార్డులు ఉండగా, అవసరమైన బడ్జెట్ 2.5లక్షల కోట్లు అని... అయితే మోదీ ప్రభుత్వం కేవలం రూ.60 వేల కోట్లతోనే సరిపెట్టేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా కాలంలో పని లేక పస్తులం టున్న ఉపాధి కూలీలకు ఒక్కో కుటుంబానికి రూ.7,500 ఇవ్వమంటే ఇవ్వని మోదీ ... కార్పొరేట్లకు మాత్రం రూ.4.5 లక్షల కోట్లను రాయితీ కింద మాఫీ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీ ప్రభుత్వం ఉపాధి చట్టం ఓ దండగ అంటోందనీ, వైసీపీ మంత్రులు సైతం అందుకు వంత పాడుతున్నారని వాపోయారు. ఉపాధి పనులకు వెళ్లే కూలీలను సోమరిపోతుల్లా వైసీపీ మంత్రులు చిత్రీకరిస్తున్నారని... ఆ పథకాన్ని రైతుల చేతుల్లో పెట్టాలని డిమాండ్ చేస్తున్నారంటూ మండిపడ్డారు. రైతుల చేతుల్లో ఉన్న భూములు పేద కూలీలకు ఇచ్చేస్తే, ఉపాధి కూలీల సౌఖ్యాన్ని రైతులకి చేస్తారంటూ సవాల్ విసిరారు. ఉపాధి పనులు జరిగే చోట కనీస వసతులు కల్పించడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. నీడ, నీరు, మెడికల్ కిట్లు ఏర్పాటు చేయాలన్న కనీస స్పృహ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీ ప్రభుత్వం అధికారాన్ని చేపట్టాక వేసవి అలవెన్సులకు కోత పెట్టగా, తట్టా, బుట్ట, పారా, గడ్డపార కూలీలకు రాష్ట్ర ప్రభుత్వం ఎగనామం పెట్టిందన్నారు. మూడు నెలలకోసారి కూడా ఉపాధి కూలీలకు వేతనాలు చెల్లించడం లేదన్నారు. పని చేసి 15 రోజులు దాటితే 0.5 శాతం వడ్డీతో బకాయి చెల్లించాలని చట్టం చెబుతోందన్నారు. అనంతరం ఆర్డీవో కేఎస్ రామారావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తలారి బాలకృష్ణ, మురుగేష్, గురవమ్మ, వందవాసి నాగరాజు, అంగేరి పుల్లయ్య, గంధం మణి, నాగరాజు, వరలక్ష్మి, దినమణి, చెల్లమ్మ, పవిత్ర తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కావాలంటే టీడీపీని ఆదరించండి : బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: అభివృద్ధి కావాలంటే తెలుగుదేశం పార్టీని ఆదరించాలని ఆ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అన్నారు. 'ఇంటింటికీ మీ బొజ్జల' కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన శ్రీకాళహస్తి మండలం ఎర్రమరెడ్డికండ్రిగలో పర్యటించారు. ఎర్రమరెడ్డికండ్రిగ వాసులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఇంటింటికీ వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎర్రమరెడ్డికండ్రిగ వాసులు తమ సమస్యలు గురించి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి ఏకరువు పెట్టారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ... వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అభివృద్ధి పనులు ఎక్కడా చేపట్టలేదన్నారు. తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప వైసీపీ నేతలు ఏ ఒక్క అభివృద్ధి పని చేపట్టలేదన్నారు. ఎర్రమరెడ్డికండ్రిగలో కూడా ఇదే పరిస్థితి ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడ చూసినా సమస్యలు తిష్ట వేశాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, తాగునీరు, పక్కా గృహాలు వంటి మౌళిక వసతులు కల్పించడంలో జగన్ సర్కారు పూర్తిగా విఫలమైందన్నారు. అర్హులైన వారికి కూడా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందచేయడం లేదన్నారు. వివిధ రకాల కారణాలు చూపుతూ పేదలకు ప్రభుత్వ పథకాలు రద్దు చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఇలాంటి ప్రభుత్వానికి ఓటు ద్వారా తగిన గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన కోరారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రజలందరూ టీడీపీకి అండగా నిలవాలని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నేతలు చెంచయ్య నాయుడు, మాజీ పీఏసీఎస్ చైర్మన్ రవీంద్రనాథరెడ్డి, సీనియర్ నాయకులు ఈశ్వర్ రెడ్డి, పాపి రెడ్డి, యూనిట్ ఇంచార్జి సుబ్రహ్మణ్యం నాయుడు, ముద్దుకృష్ణమ నాయుడు, హరి, వెంకయ్య, అంకయ్య, యువత నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దాహార్తిని తీర్చడం స్ఫూర్తి దాయకం

విశాలాంధ్ర - గూడూరు : మండుటెండల్లో పాదచారుల దాహార్తిని తీర్చడం స్ఫూర్తి దాయకమని బీజేపీ గూడూరు నియోజకవర్గ ఇన్ చార్జ్ బైరప్ప అన్నారు. శనివారం గూడూరులోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శిగా బాధ్యత తీసుకున్న తరువాత తొలి కార్యక్రమంగా వేసవికాలంలో మండుటెండల్లో ప్రజల దాహార్తిని తీర్చే చాలా మంచి కార్యక్రమం చలివేంద్రం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని మనోజ్ కుమార్ సేవలను కొనియాడారు. బీజేపీ మహిళా మోర్చా నాయకురాలు బిందు రెడ్డి మాట్లాడుతూ బిజెపిని బలోపేతం చేసే విధంగా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఇలాంటి కార్యక్రమాలు మున్ముందు మరెన్నో చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. అనంతరం మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించి పాదచారులకు మజ్జిగ పంపిణీ చేశారు.

మే 26 నుండి ఎస్వీ సంగీత, నృత్య కళాశాల, నాదస్వర పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర- తిరుపతి : తిరుపతిలోని శ్రీవేంకటేశ్వర సంగీత, నృత్య కళాశాల, ఎస్వీ నాదస్వరం, డోలు పాఠశాలలో 2023-24వ విద్యా సంవత్సరానికి పలు కోర్సుల్లో ప్రవేశానికి అర్హులైన విద్యార్థుల నుంచి మే 26వ తేదీ నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు.కళాశాలలో గాత్రం, వీణ, వేణువు, వయోలిన్, నాదస్వరం, డోలు, భరతనాట్యం, కూచిపూడి, నృత్యం, హరికథ, మృదంగం, ఘటం విభాగాల్లో ఫుల్‌టైమ్, విశారద(డిప్లొమా), ప్రవీణ(అడ్వాన్స్డ్ డిప్లొమా) కోర్సులు ఉన్నాయి. ఎస్వీ నాదస్వరం, డోలు పాఠశాలలో ఫుల్‌టైమ్ సర్టిఫికెట్, డిప్లొమా కోర్సులు ఉన్నాయి. జూన్ 21వ తేదీ నుండి తరగతులు ప్రారంభమవుతాయి. ఇతర ప్రాంతాల విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించడం జరుగుతుంది. ఆసక్తి గల అభ్యర్థులు కళాశాల కార్యాలయ పనివేళల్లో రూ.50/- చెల్లించి దరఖాస్తు పొందొచ్చు. రెగ్యులర్ కోర్సులకు 8వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. సాయంత్రం కోర్సులకు 5వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి.ఇతర వివరాలకు కళాశాల కార్యాలయ పనివేళల్లో 0877-2264597 నంబరులో సంప్రదించగలరు.

విద్యుత్ చార్జీల బాదుడు.... కరెంటు కోతలు..

విశాలాంధ్ర - తిరుపతి: 35 డివిజన్ కార్పొరేటర్ ఆర్సి మునికృష్ణ. తిరుపతి పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ఊట్ల సురేంద్ర నాయుడు ధ్వజం....! స్థానిక కపిల్ తీర్థం రోడ్ లోని పార్టీ కార్యాలయము నందు విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ...నాలుగేళ్ల జగన్ పరిపాలనలో సామాన్య మానవుడిపై మోయలేని భారాన్ని మోపుతూ 8 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ఒక వైపు బాదేస్తూ... రెండవ వైపు ఇష్టానుసారం వేళా పాల లేకుండా కరెంటు కోతలతో ప్రజలు అల్లాడిపోతున్నారు దీనికి తోడుగా జగన్ పార్టీ కమిషన్లకు కక్కుర్తిపడి స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజల నెత్తిన 12 000 విలువచేసే స్మార్ట్ మీటర్లను 30 వేల రూపాయలు గా నిర్ణయించి బాదేస్తున్నారు...! దీనికితోడు ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో ప్రతి నెల బిల్లులో వినియోగదారుడికి తెలియకనే కరెంటు బిల్లు కలిపేసి జనగాం లాగా సామాన్య ప్రజానీకం నుండి రక్తాన్ని పిండేసుకుంటున్నారు తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో నాణ్యమైన విద్యుత్తు చౌక ధరతో గ్రిడ్డు నుండి కొన్ని ప్రజలకు అందిస్తుంటే ఈరోజు నాణ్యతలేని విద్యుత్తును అధిక ధరకు కొని కమీషన్ల కోసం కక్కుర్తి పడుతున్నారు మీరు విద్యుత్తును ఎంత రేటు కొంటున్నారో కూడా ప్రజలకు శ్వేత పత్రం విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు...! అంతేకాకుండా సామాన్య ప్రజానీకం వాడే విద్యుత్తు 300 యూనిట్లు దాటితే రేషన్ కార్డు కట్ చేసి వారికి రావలసిన సంక్షేమ పథకాలన్నీ కట్ చేసేసి పేదవాడి నెత్తిన మోయలేని భారాన్ని మోపుతున్నారు దీనికన్నిటికీ త్వరలోనే జగన్ పార్టీ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో తిరుపతి నగర ప్రధాన కార్యదర్శి మహేష్ యాదవ్. రాష్ట్ర యువత కార్యదర్శి ఆర్సి శ్రీనివాసులు. సుబ్బు యాదవ్. ఎస్ వి ఎం శ్రీధర్. జగ్గు తదితరులు పాల్గొన్నారు.

మీ పిల్లల బంగారు భవితకు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి

- సర్పంచ్ మోహన ప్రియ

విశాలాంధ్ర - ఏర్పేడు : మండలం యం డి పుత్తూరు గ్రామంలో సర్పంచ్ మోహన ప్రియ ఆధ్వర్యంలో యం డీ పుత్తూరు గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు మరి యు సచివాలయ ఉద్యోగులు కలిసి గ్రామంలోని పాఠశాలలో చేరు వయసున్న పిల్లల ఇంటింటికీ తిరిగి మీ పిల్లలను మన గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి అని వారికి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ జగనన్న ప్రజా ప్రభుత్వంలో నాడు నేడు క్రింద ప్రయివేట్ పాఠశాలలకంటే ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతులు కల్పించబడ్డాయని మరియు పిల్లల చదువుకు అవసరమైన అన్ని సదుపాయాలను జగనన్న విద్యాకానుక ద్వారా జగనన్న గోరుముద్ద ద్వారా బలవర్ధకమైన ఆహారాన్ని అందిస్తున్నాయని కావున మీపిల్లల బంగారు భవితకు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి ఉపాధ్యాయరాలు సునీత సచివాలయ మహిళ సంరక్షణ కార్యదర్శి ప్రియదర్శిని వెల్ఫేర్ అసిస్టెంట్ విష్ణుప్రియ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి జగనన్న సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర -వెంకటగిరి : ప్రతి ఇంటికి జగనన్న సంక్షేమ పథకాలు అందుతున్నాయని వెంక టగిరి వైసీపీ సమన్వయ కర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి అన్నారు. శనివారం చుట్టి, బాలాయపల్లి గ్రామాలలో గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటిఇంటికి తిరిగి నవరత్నాలు పత్రాలను పంపిణి చేశారు. బాలాయపల్లి గిరిజన కాలనీ లో నివేశస్థలం ఇప్పించాలని పలువురు గిరిజనులు కోరారు. సదరు సమస్య పై పరిశీలించి వాళ్లకు న్యాయం చేయాలని ఆయన అధికారులు ను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ భాస్కర్ రెడ్డి జయంపు సొసైటీ అధ్యక్షులు వెందోటి కార్తీక్ రెడ్డి పాకపూడి సర్పంచ్ మల్లెమాల గోపీకృష్ణ రెడ్డి ఎంపీటీసీ సురేంద్ర రెడ్డి జిల్లా ప్రచార కార్యదర్శి నెమల్లపూడి సురేష్ రెడ్డి వైస్సార్సీపీ నాయకులు రాయి దేవిక చౌదరి, రమేష్ చౌదరి, కాటూరు తులసి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గాలి , వాన బీభత్సం - నేల రాలిన మామిడి

మామిడి రైతులకు అపార నష్టం

విశాలాంధ్ర - పాకాల : పాకాల మండలంలో శనివారం మధ్యాహ్నం కురిసిన గాలి,వాన మామిడి రైతులకు అపార నష్టం మిగిల్చింది. కొద్దిపాటి వర్షంతో పాటు విపరీతమైన గాలులు వీ యడంతో మామిడి కాయ లు నేలరాలిపోయాయి. రైతులు మామిడి పంట కోసం అప్పులు చేసి అనేక పర్యాయాలు మందులను పిచికారి చేశారు. కాయలు నేల రాలిపోవడంతో మామిడి రైతులకు అపార నష్టం కలిగింది.

ఈనెల 21న హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన క్యాండిల్ ర్యాలీని విజయవంతం చేయాలి: అరుణ సులోచన

విశాలాంధ్ర- తిరుపతి : హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధి యొక్క తీవ్రత ప్రబలకుండా నియంత్రణ మరియు నివారణ చర్యల్లో భాగంగా ప్రతి సంవత్సరం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం గా డిసెంబర్ ఒకటవ తేదీన మరియు అంతర్జాతీయ క్యాండిల్ లైట్ మెమోరియల్ డేగా మే నెల మూడవ ఆదివారం ప్రతి సంవత్సరం జరుపుకోవడం పరిపాటి అని ఈ నెల మే 21న ప్రజలలో ఎయిడ్స్ హెచ్ఐవి పై అవగాహన కలిగించుట కొరకు జిల్లా ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో క్యాండిల్ లైట్ ర్యాలీని సాయంత్రం 6 గంటలకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం నుండి ప్రారంభించి రామకృష్ణ డీలక్స్ సర్కిల్ వద్ద మానవహారంతో ముగుస్తుందని జిల్లా ఎయిడ్స్ కంట్రోల్ అధికారిని అరుణ సులోచన దేవి ఒక ప్రకటనలో తెలిపారు.ఎయిడ్స్, హెచ్ ఐ వి యొక్క పరిణామాలు సామాజిక ఆర్థిక అంశాలపై దుష్ప్రభావం చూపుతాయని వీటి నియంత్రణ నివారణ చాలా ముఖ్యమని, ఈ సంవత్సరం అంతర్జాతీయ క్యాండిల్ లైట్ మెమోరియల్ డే క్యాంపెయిన్ యొక్క థీమ్ "బలమైన కమ్యూనిటీలను నిర్మించడానికి ప్రేమ మరియు సంఘీభావం" గా ఉన్నదని ఈ నెల 21న జరుపాబోవు ఈ సైలెంట్ ర్యాలీనివిజయవంతంచేయాలని ఆ ప్రకటనలో తెలిపారు.

అలరించిన సాయి కృష్ణ గేయ ధార

విశాలాంధ్ర- తిరుపతి : టిటిడి ఎస్ వి బి సి ఛానల్ చైర్మన్ వి సాయి కృష్ణ యాజేంద్ర నిర్వహిం చిన సంగీత గేయ ధార కార్యక్రమం సభికులను అలరించింది. తిరుపతి జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో శనివారం ఉదయం స్థానిక ప్రైవేటు హోటల్లో జరిగిన కార్యక్రమంలో మేడసాని మోహన్ అధ్యక్షతన సంగీత గేయ ధారా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మీయ అతిథులుగా భారతీయ విద్యా భవన్ సంచాలకులు నడింపల్లి సత్యనారాయణ రాజు, ప్రముఖ వ్యాపారవేత్త సుదర్శన రాజు పాల్గొన్నారు. చెన్నైకి చెందిన ఐ కె ఏ ఎస్ టెక్నాలజీస్ సహకారంతో నిర్వహించిన కార్యక్రమంలో సంచాలకులుగా శతావధాని ఆముదాల మురళి వ్యవహరించారు. పృశ్చకులుగా విశ్రాంత ఆచార్యులు ఎల్బి శంకరరావు, డాక్టర్ నేమిలేటి కిట్టన్న, శోభ రాజ్, డాక్టర్ ఈ జి హేమంత్ కుమార్, రాగ తాళ నిర్దేశం హంసధ్వని బాబు బృందం నిర్వహించారు. వీరి ప్రశ్నలకు యాచేంద్ర చక్కటి రాగతాల సమన్వయంగా గేయాలను ఆలపించి సభికులను రంజింపజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత కృష్ణ స్వామి రాజు, గుణశేఖర్ నాయుడు, గంగవరపు శ్రీదేవి, వేమూరి జయరాం ప్రసాద్, యువ శ్రీ మురళి, భాస్కం రాజు, చిట్రాజు గోవిందరాజు, నాగరాజు నాయుడు, ఏనుగు అంకమ నాయుడు, సింగంపల్లి సత్యనా రాయణ, ఆకుల మల్లేశ్వర రావు, డాక్టర్ వి కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

నేత్రపర్వంగా రథోత్సవం

విశాలాంధ్ర - కార్వేటినగరం: కార్వేటినగరంలో వెలసి ఉన్న శ్రీవేణుగోపాలస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా 8వ రోజు శనివారం రథోత్సవం కనుల పండువగా సాగింది. స్వామివారు రుక్మిణీ, సత్యభామ సమేతుడై దివ్య రథంపై విహరిస్తూ భక్తులను అనుగ్రహించారు. తెల్లవారు జామను స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలి వైఖానస ఆగమోక్తంగా నిత్యకైంకర్యాలను నిర్వహించారు. తోమాల, అర్చన, కొలువు, పంచాంగ శ్రవణం, సహస్రనామార్చన, శాత్తుమొర చేపట్టారు. 9గంటలకు రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీవేణుగోపాలుడుని పట్టు పీతాంబరాలు, మరకత మాణిక్యాలు, వజ్రవైఢూ రాలతో శోభాయమానంగా అలంకరించి రథంపై అధిష్టింప జేశారు. ఆశే భక్తజనుల గోవిందనా మస్మరణల మధ్య స్వామి, అమ్మవార్లు రథం పై నగరవీధుల్లో విహరించారు. రథంపై విహరించే మాధవుడిని దర్శిస్తే పునర్జన్మ ఉండదని పురాణాలు చెబుతున్నాయి. దీంతో భక్తులు పెద్ద ఎత్తున విచ్చేసి రథంపై మిరియాలతో కూడిన ఉప్పును చల్లుతూ స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. భజన బృందాలు, కోలాట ప్రదర్శనలు, చెక్కభజనలు. మంగళవాయిద్యాల నడుమ రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. 11 గంటల నుంచి 12 వరకు ఆలయంలో రుక్మిణీ, సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఉత్సవ మూర్తులకు స్నపన తిరుమంజనం వేడుకగా సాగింది. సాయంత్రం 6.30 గంటలకు ఆలయ ఆవరణంలో ఉన్న ఊంజల్ మండపానికి చేరుకున్న స్వామి వార్లు ఊంజల్ సేవలో సేద తీరారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి వీక్షించి తన్మయత్వం చెందారు. -అశ్వవాహనంపై వేణుగోపాలుడు రాజసం రాత్రి స్వామివారు అశ్వా హనంపై నగరవీధులో విహరించారు. అడుగడుగునా భక్తులు కర్పూర హారతులు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో డె ప్యూటీ ఈవో నాగరత్న, ఏఈవా మోహన్, సూపరింటెండెంట్ రమేష్బాబు.. ఆలయాధికారి సురేష్ కుమార్, కంకణబట్టు , అర్చకులు. దశరథి , కిరణ్ భట్టాచార్యులు, సుందరవరదాచార్యులు,టిటిడి సిబ్బంది,పలువురు పాల్గొన్నారు. నేడు చక్రస్నానం బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రధాన ఘట్టమైన చక్రస్నానం ఆదివారం ఉదయం 10. గంటల నుంచి 10.30 గంటల మధ్య రాజరాజేశ్వరీదేవి ఆలయ సమీపంలో ఉన్న స్కంధపుష్కరిణిలో చక్రస్నానం నిర్వహించనున్నట్లు ఆలయ అధికారి సురేష్ కుమార్ తెలిపారు. అలాగే ఉదయం 4.30 గంటల నుంచి 6 వరకు పల్లకి ఉత్సవం 8.30 గంటల నుంచి 10 వరకు పుష్కరిణీ వద్ద ఉభయ నాంచారులతో పాటు స్వామివారికి తిరుమంజన జరగ నుంది. రాత్రి 5.30 గంటల నుంచి 7 గంటల నడుమ జరగనుంది. దీంతో బ్రహ్మోత్సవాలు ధ్వజావరోహణం కార్యక్రమం ముగియనున్నాయి.

ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - పుంగనూరు: నందమూరి అభిమాన సంఘం నాయకుడు స్వర్గీయ ఎన్టీఆర్ ఆశయాలను పరమ వదిగా భావించి అనేక సేవలు చేస్తున్న పట్టణ ప్రజలకు సుపరిచితుడు బడుగు బలహీన వర్గాల నేత డాక్టర్ బి అప్పిరెడ్డి యాదవ్ ఆధ్వర్యంలో జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన పురస్కరించుకొని పట్టణం లోని గోకుల్ సర్కిల్ నందు ఎన్టీఆర్ విగ్రహం ఎదుట భారీ కేకును కట్ చేసి అభిమానులకు పంచి పెట్టడం జరిగింది ఈ సందర్భంగా డాక్టర్ డి.అప్పిరెడ్డి యాదవ్ మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే నందమూరి వారసత్వాన్ని పుచ్చుకొని జూనియర్ ఎన్టీఆర్ సినీ ఇండస్ట్రీలోకి వచ్చి అనేక సినిమాల్లో పేరు ప్రఖ్యాంతులు సాధించడం జరిగిందన్నారు నందమూరి గౌరవాన్ని పదింతలు పెంచి స్వర్గీయ ఎన్టీఆర్ మనవుడిగా ప్రఖ్యాతలు పొందడం జరిగిందన్నారు అంతేగాక ఆస్కార్ అవార్డును సొంతం చేసుకోవడం జరిగిందన్నారు అలాంటి మా అభిమాన నటుడు జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు ఆయనకు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు నిండుగా ఉండాలని రానున్న రోజుల్లో ఉన్నత శిఖరాలను అందుకోవాలని కోరుకుంటున్నాను అన్నారు ఈ కార్యక్రమంలో నందమూరి అభిమాన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఆకుల నవనీతమ్మకు పలువురు దేశం నాయకులు నివాళులు

విశాలాంధ్ర - కార్వేటినగరం : మండల పరిధిలోని సిడి కండిగ గ్రామంలోనే ఆకుల నవనీతమ్మ 102అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం ఆకుల నవనీతమ్మ మృతదేహానికి జీడి నెల్లూరు టిడిపి కోఆర్డినేటర్ భీమినేని కిట్టి బాబు నాయుడు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులు లోకనాథ నాయుడుని ఓదార్చారు. ఆయనతోపాటు దేశం నాయకులు శ్రీధర్ యాదవ్ గుండయ్య బీగాల రమేష్, దాసరి గణేష్, చంద్ర, దాము, చిన్న కుప్పారెడ్డి, నడిపి రెడ్డి తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె మృతి తీరని లోటు అని పలువురు పేర్కొన్నారు. మృతి చెందిన నవనీతమ్మకు ముగ్గురు కుమారులు నలుగురు కుమార్తెలు ఉన్నారు.

ఈనెల 22 నుండి జిల్లాలో కేంద్ర జలశక్తి బృందం పర్యటన

విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లాలో ఈనెల 22 వ తేదీ నుండి కేంద్ర జలశక్తి బృందం పర్యటించినట్లు జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర జల శక్తి సభ్యులు అయిన సచిద్ర కుమార్ పట్నాయక్ ,సోమరేంద్ర కలదని, తో కూడుకున్న బృందం 24వ తేదీ వరకు జిల్లాలో పర్యటించనున్నట్లు పేర్కొన్నారు. కేంద్ర జల శక్తి బృందం సభ్యుల జిల్లా పర్యటన నేపథ్యంలో సంబంధిత శాఖలైన డ్వామా, ఇరిగేషన్, ఆర్ డబ్ల్యూ ఎస్, భూగర్భ జలాలు, హార్టికల్చర్ సం బంధింత శాఖ ల అధికారులు తగిన ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

ఐదేళ్లలోపు చిన్నారుల కోసం ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రాలు

- నగర కమిషనర్ అరుణ

విశాలాంధ్ర -చిత్తూరు : ఐదేళ్ల లోపు చిన్నారులకు ఆధార్ నమోదు కోసం ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చిత్తూరు నగర కమిషనర్ అరుణ చెప్పారు. ఐదేళ్లలోపు చిన్నారులకు ప్రత్యేక ఆధార్ కార్డు నమోదు కార్యక్రమంలో భాగంగా శనివారం చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలో సాంబయ్య కండిగ వార్డు సచివాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వివిధ సంక్షేమ పథకాలలో పేర్ల నమోదు, లబ్ధి కోసం ఐదేళ్ల లోపు చిన్నారులకు ఆధార్ కార్డ్ నమోదు చేయించే కార్యక్రమం ప్రత్యేకంగా చేపడుతున్నట్లు వివరించారు. నగరపాలక పరిధిలో ఇంకా 969 మంది ఐదేళ్లలోపు చిన్నారులు ఆధార్ నమోదు చేసుకోవాల్సి ఉందన్నారు. ఐసీడీఎస్, వార్డ్ కార్యదర్శులు సమన్వయంతో పనిచేసి చిన్నారులందరూ ఆధార్ నమోదు చేసుకునేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు.నగరపాలక సంస్థ పరిధిలో అంబేద్కర్ నగర్, కట్టమంచి, టెలిఫోన్ కాలనీ, వెంకటేశ్వర కాలనీ, చామంతి పురం, మంగసముద్రం, మోరిగానిపల్లి, మురకంబట్టు, పీహెచ్ వాడ, సాంబయ్యకండిగ, బాలాజీ నగర్ వార్డు సచివాలయాల్లో ఆధార్ నమోదు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఐదేళ్ల లోపు చిన్నారులకు ఆధార్ కార్డు నమోదు చేసుకోవడంతో పాటు, పేరు, చిరునామా వంటి మార్పులు సరి చేసుకోవచ్చని చెప్పారు. సాంబయ్య కండిగ వార్డు సచివాలయంలో ఆధార్ కేంద్రంలో నమోదు ప్రక్రియను పరిశీలించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ హరిణి రెడ్డి, సీఎంఎం గోపి, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

500 మొబైల్ ఫోన్లో రికవరీ

విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లాలోసుమారు కోటి రూపాయలు విలువ గల 500 మొబైల్ ఫోన్లను చాట్ బాట్ ద్వారా రికవరీ చేసి బాధితులకు అందజేసి నట్లు చిత్తూరు జిల్లా ఎస్పీ వై.రిశాంత్ రెడ్డి చెప్పారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అతి తక్కువ సమయంలోనే 500 ఫోన్లను రికవరీ చేయడం గొప్ప విషయం గా భావిస్తున్నట్లు తెలిపారు.భాధితురాలి ఫిర్యాదు అందిన నాలుగు గంటల లోపు మొబైల్ ఫోన్ రికవరీ చేసినట్లు వివరించారు.జిల్లా నుంచి కాకుండా ఇతర రాష్ట్రాలు నుండి కూడా ఫిర్యాదు చేసిన బాధితులకు చాట్ బాట్ సేవలతో సెల్ ఫోన్లను రికవరీ చేసినట్లు వివరించారు.మారుతున్న జీవనశైలిలో మొబైల్ వినియోగం ఎక్కువ అయిందన్నారు. అటువంటి మొబైల్ ఫోన్ ను ఎటువంటి కంప్లయింట్ లేకుండా పోలీస్ స్టేషన్ కు వెళ్ళకుండా ఎఫ్.ఐ.ఆర్. నమోదు చేయకుండా ఇంట్లో కూర్చొని చిత్తూరు పోలీసు వారి "చాట్ బాట్" సేవల ద్వారా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను మరల పొందవచ్చునని తెలిపారు. 500 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు మంచి సేవలందించేందుకు చాట్ బాట్ బృందం మొబైల్ ట్రాకింగ్ పై బాగా పని చేస్తున్నాం న్నారు. పోయిన మొబైల్ ఫోన్లు మన రాష్ట్రం లోనే కాకుండా ఇతర రాష్ట్రాలు అయిన జమ్మూ కాశ్మీర్, రాజాస్థాన్, ఢిల్లీ, కేరళ, బీహార్, పంజాబ్, మరియు మన జిల్లా సరిహద్దు రాష్ట్రాలైన తెలంగాణ, తమిళనాడు, కర్నాటక వంటి రాష్ట్రాల నుండి మొబైల్ ఫోన్ల రికవరీ చేసి భాదితులకు అందజేసిన పోలీస్ సిబ్బంది పని తీరు హర్షనీయమని తెలిపారు. మొబైల్ పోగొట్టుకున్న భాదితులు కేవలం చిత్తూరు జిల్లా నుండే కాకుండా ఇతర రాష్ట్రాలు మరియు జిల్లాల నుండి కూడా ఫిర్యాదులను స్వీకరించి రికవరీ చేసి అందజేసినట్టు చెప్పారు. సెల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితులు చాట్ బాట్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

రెండవసారి సీఎంగా సిద్ధరామయ్య ప్రమాణ స్వీకారోత్సవం



విశాలాంధ్ర - పలమనేరు: బెంగళూరు నగరం కు రెండవసారి సీఎంగా సిద్ధరామయ్య ప్రమాణస్వీకారోత్సవం సందర్భంగా పలమనేరు నియోజకవర్గ పరిధిలో ఉన్న కురబ కులస్తులు టవర్ క్లాక్ వద్ద, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం స్వీట్లు పంచి పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం గౌడ్, సోమశేఖర్ గౌడ్, గోపాల్ గౌడ్, వెంకటేష్, కిషోర్, సురేష్, కృష్ణప్ప, గోవింద గౌడ్,చంద్రప్ప గౌడు, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

దొంగ నోట్లు చలామణి చేసే వ్యక్తి అరెస్ట్

పలమనేరు - విశాలాంధ్ర : దొంగ నోట్లు చలామణి చేసే వ్యక్తిని పట్టుకుని అరెస్ట్ చేసిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. డి.ఎస్.పి సుధాకర్ రెడ్డి ఆదేశాల మేరకు పలమనేరు అర్బన్ సీఐ చంద్రశేఖర్ కథనం మేరకు వివరాలు ఇలా... పలమనేరు నియోజకవర్గం పరిధిలో ఉన్న వీకోట పట్టణానికి చెందిన గోపాల్ (41) సంవత్సరాలు ఇతను గంగమ్మ గుడి వీధిలో కూరగాయల అంగళ్ళ వద్ద ఒక వ్యక్తి దొంగ నోట్లు చాలామంది చేస్తున్నాడని రాబడిన సమాచారంతో అతన్ని పట్టుకొని విచారించారు. ఇతను టి వ్యాపారం చేసి జీవనం సాగించేవాడు. మద్యం బీడీలు తాగే అలవాటు ఉన్నందున టీ వ్యాపారంలో వచ్చే సంపాదన ఖర్చులకే సరిపోతుందని అడ్డదారిలో డబ్బులు సంపాదించాలని ఆలోచన వచ్చింది. ఇంతలో ఇతను బెంగళూరు లో ప్రింటింగ్ ప్రెస్ లో పనిచేసేవాడు. అక్కడ పని మానేసి యూట్యూబ్ ద్వారా దొంగ నోట్లు ఎలా తయారు చేసే విధానాన్ని కనుక్కొని ఆ విధంగా రూ :500రూ 200రూ 100 ఇలా నోట్లు తయారుచేసి రదీగా ఉండే సంతల్లో విక్రయించేవాడు. అతని వద్ద తయారుచేసిన నకిలీ దొంగ నోట్లురూ 8.200 పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అతన్ని అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించనున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సుబ్బారెడ్డి,శ్రీనివాసులు, ప్రకాష్ నాయుడు, అల్లావుద్దీన్, హనుమంతు, గణపతి,లా తో పాటు తదితరులు పాల్గొన్నారు.

జయహొ జూనియర్ ఎన్టీఆర్.. ఘనంగా జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - వి. కోట : ప్రముఖ సినీ నటుడు నందమూరి వారసుడు జూనియర్ ఎన్టీఆర్ పుట్టిన రోజు సందర్భంగా శనివారం మండలంలోని ఆయన అభిమానులు స్థానిక నందమూరి బాలకృష్ణ అభిమాన సంఘం జిల్లా అధ్యక్షుడు (బుల్లెట్ నాయుడు) ఎల్. దామోదర్ నాయుడు ఆధ్వర్యంలో జయహొ జూనియర్ ఎన్టీఆర్ అంటూ ఘనంగా సంబరాలు నిర్వహించారు. సందర్భంగా స్థానిక మార్కెట్ యార్డువద్ద నున్న సీనియర్ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక అంబేద్కర్ సర్కిల్ చేరుకొని పూలమాలలు వేశారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక మండపంలో అభిమానులతో కలసి నలభై కిలోల భారీ కేకు ను కట్ చేసి ఒకరినొకరు తినిపించుకుంటూ సంబరాలు నడుమ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. జై ఎన్టీఆర్ జై బాలయ్య నినాదాలతో హోరెత్తించారు. అన్నదాన కార్యక్రమం చేపట్టి వందల మందికి ఆహారం అందించారు. ఇదే సందర్భాన్ని పురస్కరించుకుని వి. కోట మేజర్ పంచాయతీ పరిధిలోని కరిప్పల్లి గ్రామంలో జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు సాయంత్రం కేక్ కట్ చేసి భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో లీలా వినోద్ కుప్పం, మాతా ప్రసాద్, సంతోష కుమార్ బంగ్లావూరు, కుమరేష్ కరిప్పల్లి, గంధార మాకులపల్లి కి చెందిన మహేంద్ర, చందూ, పత్రపల్లి కి చెందిన సుబ్రమణ్యం, నవీన్, విజయ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - చౌడేపల్లి : మండలంలోని కొలింపల్లి జూనియర్ ఎన్టీఆర్ యూత్ అసోసియేషన్ తరపున ప్రతి సంవత్సరము కొలింపల్లి క్రాస్ నందు జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన శుభ సందర్భంగా అన్నదానాలు కేకులు కట్ చేయడం మిఠాయిలు పంచడం పాలు పండ్లు వృద్ధులకు పంపిణీ చేశారు ఎన్టీఆర్ అంటే ఎంతో అభిమానంగా జన్మదిన వేడుకలు నిర్వహిస్తామని అన్నారు వందమందికి పైగా ఉచిత అన్నదానం నిర్వహించారు తెలుగుదేశం పార్టీ యూత్ లీడర్ గణేష్ ఎన్టీఆర్ వీరాభిమాని రమేష్ వంశి వెంకటరమణ జగపతి రమణ రాజు మరియు కొలింపల్లి యూత్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

డ్రోన్లు ఉపయోగించి మందుల పిచికారి పై అవగాహన

విశాలాంధ్ర - బంగారుపాళ్యం: పంట పొలాలకు ఆధునిక డ్రోన్లు ఉపయోగించి మందులను పిచికారి (స్ప్రే) చేయడంపై రైతు భరోసా కేంద్రం సిబ్బందికి గ్రామీణ రైతాంగానికి శనివారం అవగాహన కార్యక్రమాన్ని చికూరు పల్లి గ్రామం లో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయాధికారి మురళీకృష్ణ మాట్లాడుతూ వ్యవసాయంలో ఆధునిక పద్ధతులను ఉపయోగించడం ద్వారా అధిక దిగుబడెను పొందవచ్చని చెప్పారు. ఖరీఫ్ సీజన్లో రైతులు చేపట్టవలసిన విత్తన ఎంపిక విత్తన శుద్ధి యాజమాన్య పద్ధతులను గురించి క్షుణ్ణంగా వివరించారు. రైతులకు అందజేస్తున్న వివిధ పథకాలను గురించి గ్రామీణ రైతులు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు .ఈ కార్యక్రమంలో ఏ డి ఏ మధుసూదన రెడ్డి, మండల వ్యవసాయాధికారి పద్మజ, విస్తరణాధికారి సాదరయ్య, ఆర్ బి కే సిబ్బంది పాల్గొన్నారు

నాడు నేడుతో వసతిగృహాలకు మహర్ధశ



విశాలాంధ్ర - కార్వేటినగరం: ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ కళాశాలలతో పాటు ప్రభుత్వ వసతి గృహాలకు నాడు నేడు పనులతో మహర్ధశ రానుందని ఎంపీపీ లతబాలాజీ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బాలికల సమీకృత వసతి గృహాన్ని, అలాగే ఎస్సీ బాలికల వసతి గృహాన్ని ఎంపీడీవో మోహనమురళీ, ఏస్ఎస్ఏ ఏఈ నాగభూషణంతో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి చొరవతో నాడు - నేడు పథకంతో పతిగృహాల రూపు రేఖలు మారనున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యానికి అత్యంత ప్రాధాన్యతనిస్తోందని గుర్తు చేశారు. ఈ క్రమంలో భాగంగా సమీకృత వసతి గృహంలో మైనర్ రిపేర్ల కింద ట్యాప్లు, కిటకీలకు, గేట్లకు మెస్లు ఏర్పాటు, వసతిగృహం చుట్టు ప్రహరీ గోడ నిర్మాణం, అదే విధంగా చిత్తూరు - పుత్తూరు జాతీయ రహదారి నుంచి వసతి గృహం వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందన్నారు. అనంతరం ఎస్సీ బాలికల వసతి గృహాన్ని సందర్శించి వార్డన్ బాబును సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహానికి చెంది స్లాబ్ పెచ్చులూడి పోయిందని, నీట సమస్య ఉందని, స్నానపు గదులకు తలుపులు మర్మత్తుకు గురైందని వార్డన్ చెప్పడంతో నాడు నేడు పనులతో పాఠశాలలు ప్రారంభించే లోపే వసతి గృహాల్లో మౌలిక వసతులను కల్పించడం జరుగుతుందన్నారు. వారి వెంట మండల కోఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్రెడ్డి, ఆర్ డబ్ల్యూస్ ఏఈ గిరి, సమీకృత వసతిగృహం వార్డన్ హేమలత పలువురు ఉన్నారు.

ప్రభుత్వ మద్యం దుకాణాలపై స్పెషల్ డ్రైవ్

విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు: చిత్తూరు మద్యం డిపో పరిధి లో గల 87 ప్రభుత్వ మద్యం దుకాణాల పై ఉన్నతాదికారుల ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు చిత్తూరు మద్యం డిపో సబ్ ఇన్స్ పెక్టర్ రామకృష్ణ శాస్త్రి పేర్కొన్నారు.. చిత్తూరు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్ దయాసాగర్ మరియు డిపో ఇన్స్ పెక్టర్ లక్ష్మణరావు ఆదేశాల మేరకు శని వారం పులిచెర్ల మండలంలోని వివిధ ప్రభుత్వ మద్యం దుకాణాలను ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిపో పరిధి లో ఈ స్పెషల్ డ్రైవ్ లో తమ టీమ్ తనిఖీ చేసిన షాపుల్లో ఇప్పటి వరకు ఎక్కడా ఎక్సైజ్ నేరాలకు సంబంధించి కేసులు నమోదు కాలేదన్నారు. మూడు టీములుగా ఏర్పాటు చేసి డిపో ఇన్స్ పెక్టర్ లక్ష్మణ రావు నాయకత్వం వహిస్తున్నట్లు చెప్పారు. ఈ తనిఖీ లలో విడి మద్యం, కల్తీ మద్యం పై కూడా ప్రత్యేక నిఘా ఉంచినట్లు కూడా ఆయన చెప్పారు. ఆన్లైన్ ఆప్ ద్వారా నిల్వగల స్టాకును సిబ్బంది సహాయంతో నిశితంగా పరిశీలించారు. ఈతనిఖీలలో ఆయనవెంటవెరిఫికేషన్ ఆఫీసర్లునాగరాజు,లోకనాదంమరియు సూపర్వైజర్లు పాల్గొన్నారు.

సీఎం సహాయనిది చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు:- పులిచెర్ల మండలంలో ఏడుగురికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసినట్లు రాష్ట్ర పాల ఏకిరి కార్పొరేషన్ చైర్మన్ మురలీధర్ ,ఎంపీపీ సురేంద్ర నాథ్ రెడ్డి అన్నారు. మండలంలోని వికేపల్లి కు చెందిన రాజేశ్వర్ నాయుడుకు రూ లక్ష, కల్లూరు కు చెందిన హుస్సేన్ సాహెబ్ కు రూ 26 వేలు, హేమ కుమార్ ఆచారి కి 1. 2 0 లక్షలు, తురక పేటకు చెందిన ఖాదరవల్లికి రూ 20 వేలు, రామి రెడ్డి గారి పల్లెకు చెందిన మహిత కు రూ 34 వేలు ,కురవపల్లెకు చెందిన చంద్రకళకు 3 లక్షలు, ఎల్లంకి వారి పల్లెకు చెందిన కుమారి కి 40 వేలు మంజూరైంది. పులిచెర్ల ఎంపిడిఓ కార్యాలయంలో శనివారం చెక్కులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మంత్రి పెద్దిరెడ్డి పిఏ ముని తుకారాం, వైస్ ఎంపీపీ రాశి ప్రసాద్, నాదముని రెడ్డి సర్పంచ్ లు మునిరత్నం, ప్రతాప్ రెడ్డి ,మధు,ఎంపిటిసిలు పోకల చంద్ర, వైసిపి నాయకులు నరసింహులు, పోకల గంగయ్య, దామోదర్, శ్రీనివాసులు, చంగల్ రాయులు,ప్రభాకర్ ,శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

గాలి బీభత్సం- ఓ మోస్తారు వర్షం

విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు:-పులిచెర్ల మండలంలోని కల్లూరు, దేవళంపేట పరిసర ప్రాంతాలలో శనివారం సాయంకాలం గాలి భీభత్సంతోపాటు ఓ మోస్తారు వర్షం కురిసింది. ఈ గాలి బీభత్సానికి మామిడి తోటలో మామిడికాయలు కొద్దిపాటిగారాలాయి. దేవళంపేట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం ఎదుట ఉన్న రేకుల ప్రాంగణం గాలి బీభత్సానికి రేకులు ఎగిరిపోయాయి. దీంతో దాదాపు 2 లక్షల మేర నష్టం వాటిల్లింది. ఎండ వేడిమికి ఉక్క పోతతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఈ వర్షం కొంతమేర ఉపశమనం కలిగించింది.

ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ 40వ జన్మదిన వేడుకలు

పలమనేరు - విశాలాంధ్ర : చెన్నై బెంగళూరు జాతీయ రహదారి ప్రక్కన అన్నా క్యాంటీన్ వద్ద శనివారం ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ 40వ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రణీత్ మాజీ గంగమ్మ గుడి చైర్మన్ అమ్ములు విలేకరులతో మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలను నిర్వహిం చమన్నారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం అన్నా క్యాంటీన్ ద్వారా పేద ప్రజలకుఅన్నదానం చేపట్టారు. అనంతరం వానసంచా పేల్చి జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గంగమ్మ గుడి చైర్మన్ అమ్ములు,ప్రసాద్ నాయుడు, ప్రణీత్, మాజీ గంగమ్మ గుడి చైర్మన్ మురళీకృష్ణ, రజని, మా భాష, పర్వీన్,టిడిపి నాయకులు కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

పుంగనూరులో ఘనంగా ఆర్సీవై టీంచే ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - పుంగనూరు : ఆస్కార్ అవార్డు గ్రహీత, ప్రముఖ సినీ నటుడు జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు శనివారం పుంగనూరులో ఘనంగా జరిగాయి. స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ వద్ద జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు, రామచంద్ర యాదవ్ యువసేన టీం సభ్యులు సంయుక్తంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదినం కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అలాగే 1000 మందికి అన్నదానంచేసి, ప్రజలకు ఉచితంగా మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. సందర్భంగా జూనియర్ఎన్టీఆర్అబిమాన సంఘ సభ్యులు మాట్లాడుతూ పుంగనూరు నియోజకవర్గంలో ప్రముఖ వ్యాపారవేత్త బి. రామచంద్ర యాదవ్ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, ప్రజ లు, రైతు సమస్యలపై చేస్తు న్న పోరాటాలకు తమ వంతు సహకారం ఉంటుందని తెలిపారు. జన్మదిన సందర్భంగాఆర్సీవైటీం సభ్యులు సభ్యులు పట్టణంలో అనేక ప్రాంతాల్లో శుభాకాంక్షలు తెలియజేస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్,జయకుమార్, గురు వేమారెడ్డి, చెన్న కేశవ, హరి,పవన్,రెడ్డి,మరియు రామచంద్ర యాదవ్ యువసేన టీమ్ సభ్యులు తది తరులు పాల్గొన్నారు.

మున్సిపల్ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-నగరి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సి పల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అను బంధ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరు మల్ల సుబ్బారాయుడు డిమాండ్. నగరి మున్సి పాలిటీ పరిధిలోని వర్కర్స్ సమస్యలు పైన నగరి మున్సిపల్ కమిషనర్ కీ వినతి పత్రం అందజే శారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మునిసిపల్ రాష్ట కమిటీ ప్రధాన కార్య దర్శి పోరుమళ్ళ సుబ్బారాయుడు, ఏఐటీయుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య మాట్లా డుతూ నగరం హాస్పిటల్ లో పనిచేయక కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ కల్పించి కార్మికులకు ఆదుకోవాలని ప్రభుత్వ జీవో ప్రకారం సంవత్సరానికి 14 రోజుల సి ఎల్ లీవు ఇచ్చి మహిళలకు ఐదు రోజుల అదనములు ఇవ్వాలని సంబంధించి జీవోలను కమిషన్ గారికీ ఇవ్వడం జరిగింది. చనిపోయిన కార్మిక కుటుంబాలకు రావాల్సిన బెనిఫిట్ లన్ని కల్పించాలని కమిషనర్ గారిని కోరడం జరిగింది, అనంతరం నగరి మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ పిఎఫ్ ఈఎస్ఐ కి సంబంధించి సమస్యలు పరిష్కరించి కార్మికులకు ఈఎస్ఐ కార్డులు ఇప్పిస్తామని కార్మికుల సంబంధించిన లీవులు కూడా ఇప్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్మునిసిపల్ వర్కర్స్ యూని యన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమళ్ళ సుబ్బారాయుడు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య ఏఐటీయూసీ పట్టణ నాయకులు వేల భాష మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి మురళినాయకులురమేషు నాగరాజుసతీష్ చిన్న రాసు మురుగమ్మ ఏసుదాస్ కార్మికుల పాల్గొన్నారు.

ఉద్యోగ,ఉపాధ్యాయ,పెన్షనర్స్ సర్వీస్ సెంటర్ నడపడం ఆనందమే

- పట్టణ సీఐ చంద్రశేఖర్



పలమనేరు - విశాలాంధ్ర : పట్టణంలోని దొరణాల చెంగన్న వీధిలో ఉద్యోగ ఉపాధ్యాయ,పెన్షనర్స్ సర్వీస్ సెంటర్ నడపడం ఎంతైనా ఆనందించాల్సిన విషయమని అర్బన్ సీఐ చంద్రశేఖర్ పేర్కొన్నారు.ఈ సర్వీస్ సెంటర్ను ప్రారంభించడానికి శనివారం ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగి స్తూ పై విధంగా వ్యాఖ్యానించారు.ఈ సర్వీస్ సెంటర్ లో అన్ని ప్రభుత్వ ఉద్యోగులకు అవసర మయిన జి.ఓ.ల సంపుటాలు ఉన్నాయన్నారు.రిటైర్డ్ అయిన పిమ్మట కూడా ఉద్యోగులకు సేవలు చేయాలన్న యు.టి.ఎఫ్ రాష్ట్ర మాజీకార్యదర్శి యన్.సోమచంద్రారెడ్డి ఆలోచనలు చాలా మంచిదన్నారు.అన్ని వర్గాల ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సమస్యలు నివృత్తి చేసి సేవలు అందించడం జరుగుతుందని అన్నారు.1998 డియస్సీ ఆత్మీయ సమావేశం కూడా ఈ సందర్భంగా నిర్వహించారు.డియస్సి లో క్వాలిఫై అయి 24 ఏళ్ల పిమ్మట తమను రాష్ట్ర ప్రభుత్వం ఏంటిఎస్ ఉపాధ్యాయులు గా నియమించడం ఎంతో ఆనందంగా ఉన్నదని నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రోషన్ ఆలీఖాన్ అన్నారు .సుదీర్ఘ కాల తమ పోరాటం ఫలించిందన్నారు. తాము రాష్ట్ర ప్రభుత్వానికి ఎంతో ఋణపడి ఉన్నామని ప్రభుత్వ కొలువులు చివరి వయస్సులో వస్తాయని కలలో కూడా ఊహించలేదని ఏంటిఎస్ ఉపాధ్యాయులు ఎ.ఆర్. కుమార్ గిరిధర మూర్తి,ఖాన్లు అన్నారు.ఇంకనూ ప్రసంగించిన వారిలో రిటైర్డ్ ఉద్యోగుల సం ఘం సీనియర్ నాయకులు నల్లారెడ్డి, శివాలయం మాజీ చైర్మన్ టి.కె. షణ్ముగం, కౌన్సిలర్ బి.ఆర్.సీ. కుమార్,మధు కళాశాలల కరెస్పాండంట్ కృషమూర్తి రెడ్డి, విశ్రాంత హెచ్ఏం తాజుదీన్ లు వున్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మూర్తి,పట్టణ బాలికోన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు సుజాత, మదర్ థెరిస్సా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జయపాల్ రెడ్డి,ఏంటిఎస్ ఉపాధ్యాయులు లక్ష్మీ,హరి, సూర్యప్రకాష్, శాదాద్, రెడ్డి శేఖర్, నాగరాజు,ప్రతాప్, రమేష్,విశ్రాంత ఉపాధ్యాయులు,పెన్షనర్ లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

శ్రీసిటీశ్రీప్రసన్న వెంకటేశ్వరస్వామిఆలయం వద్ద అలరించిన 'కోలాటం' ప్రదర్శన

విశాలాంధ్ర- సత్యవేడు: శ్రీసిటీ పరిసర ప్రాంతంలో సాంప్రదాయ జానపద కళారూపాలను ప్రోత్సహించేందుకుశ్రీసిటీలోని ఆధ్యాత్మిక, సాహిత్య వేదికశ్రీవాణి ఆధ్వర్యంలో 'కోలాటం' గ్రామీణ జానపద నృత్య రూపకాన్ని శనివారం స్థానిక శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి మందిర ప్రాంగణం వద్ద ఏర్పాటు చేశారు.ఆరూరు గ్రామకళాకారుల కోలాట ప్రదర్శనను తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి మహిళలు, బాలికలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. సాంప్రదాయ దుస్తులలోనృత్యకారుల ఉత్సాహభరిత ప్రదర్శన అందరినీ ఎంతగానో అలరించింది.కోలాటం ప్రారంభానికి ముందు ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, ఆపై సాగిన సామూహిక శ్రీవిష్ణు సహస్రనామ పారాయణంలో భక్తులందరూ పాల్గొన్నారు. ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిన ఆ ప్రదేశం సామూహిక భగవన్నామ స్మరణతో మార్మోగింది.ఈ కార్యక్రమంలో చుట్టు పక్కల గ్రామాల ప్రజలు చురుగ్గా పాల్గొనడం పట్ల శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.కోలాటం బృందానికి శ్రీసిటీఅకౌంట్స్ విభాగాధిపతి ఆర్.జనార్దన్ రెడ్డి నగదు పురస్కారాన్ని అందజేసి వారి ప్రతిభను అభినందించారు.శ్రీసిటీ ప్రతినిధులు మధు రెడ్డి, పి.ఎస్.బి.శాస్త్రి, పి.బాలాజీ ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఈ కార్యక్రమానికి శ్రీసిటీ ఉద్యోగులతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు హాజరయ్యారు. భక్తులందరికీ తీర్థ, అన్నప్రసాదాలు అందజేశారు. స్వామిని దర్శించుకుని పూజల్లో పాల్గొనడం పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

నేడు సదుంలో పులిచెర్ల వాలంటీర్లకు సన్మానం

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండలంలోని వాలంటీర్లుకు ఆదివారం సదుం లో సేవా వజ్ర, సేవా మిత్ర ,సేవ రత్న అవార్డులకు ఎంపికైన ఉత్తమ వాలంటీర్లకు సత్కార కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సుగుణమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ అటవీ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పాల్గొని వాలంటీర్లను సన్మానిస్తారని మండలంలోని వాలంటీర్లు అందరూ పాల్గొనాలని ఎంపీడీవో తెలిపారు.

పిడుగు పడి పాడి ఆవు మృతి

విశాలాంధ్ర - పెద్దపంజాణి : మండలంలోని నాగిరెడ్డిపల్లె పంచాయతీ గ్రామానికి చెందిన వెంకటప్ప కుమారుడు కృష్ణమూర్తి పాడియావు పిడుగు పడి మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది రైతు కృష్ణమూర్తి మాట్లాడుతూ తమ పాడి ఆవు దాదాపు 50 వేల రూపాయల ఖరీదు విలువ చేసే పాడావు శనివారం తమ పొలమేల్లలో సమీపంలో మేతకు తోలుకొని వెళ్లి ఆవు పొలమేర్ల మేస్తుండగా సాయంత్రం నాలుగు గంటలకు ఒక్కసారిగా ఉరుములు మెరుపులతో పిడుగు పాడి ఆవు మృతి చెందని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు పాడి ఆవు పాలతో తమ జీవనం సాగిస్తున్నామని సంబంధిత అధికారులు తమకు న్యాయం చేయాలని అన్నారు.

ఐఏహెచ్‌టి అభివృద్ధికి సహాయపడతాం: నేదురుమల్లి

విశాలాంధ్ర - వెంకటగిరి : వెంకటగిరి పట్నంలోని ఉన్న ఇండియన్ ఇనిస్టిట్యూట్ అఫ్ హ్యాండ్లూమ్స్ టెక్నాలజీను ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ డెవల ప్మెంట్ బోర్డ్ చైర్మన్, తిరుపతి జిల్లా అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వ యకర్త గౌరవ శ్రీ నేదురుమల్లిరామ్‌కుమార్‌రెడ్డి సంద ర్శించినారు. అనం తరం రామ్ కుమార్ రెడ్డి విలేకరులతో మాట్లా డుతూ ఇండియన్ ఇనిస్టిట్యూట్ అఫ్ హ్యాండ్లూమ్స్ టెక్నాలజీను 1991 సంవత్స రంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు కీర్తిశేషులు గౌరీ శ్రీ నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డిప్రవేశపెట్టారని ఇది విద్యార్థులకు ఎంత గానో ఉపయోగపడు తుందని ఉద్దేశంతో అప్పుడు ప్రవేశ పెట్టారని చెప్పి నారు. ప్రస్తుత కాలంలో ఆ కోర్స్ ఉపయోగాలు దృష్టిలో ఉంచుకొని ప్రభు త్వం సీట్లు పెంచిందని తెలి పారు. ఇటీవల కాలంలో ప్రభుత్వాల నిర్లక్ష్య కార ణంగా అభివృద్ధికి నోచుకో లేదని దీని అభివృద్ధికై మంత్రి అమర్నాథ్ రెడ్డి ప్రిన్సిపల్ సెక్రెటరీ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని నేదురు మల్లి ఫౌండేషన్ ద్వారా తన వంతు సాయంగా ఐఏహెచ్టి అభివృద్ధికి తోడ్పడతానని తెలిపారు ఈయన వెంట వైసీపీ నాయకులు ఐ ఐ హెచ్ టి ప్రిన్సిపాల్ లెక్చరర్లు పాల్గొన్నారు.

మైక్ భాషను పరామర్శించిన నేదురుమల్లి

విశాలాంధ్ర - వెంకటగిరి : ఆంధ్ర రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్, తిరుపతి జిల్లా వైకాపా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజవర్గ సమన్వ యకర్త గౌరవ శ్రీ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి వెంకటగిరి 21వ వార్డ్ పీజాతి పేటలోని పటాన్‌ఫకీర్ ఖాన్(మైక్ బాషా) యొక్క కుమారుడు కువైట్లో అకాల మరణం చెందినరని తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యుల పరామర్శించినారు.

మెప్మా అర్బన్ మార్కెట్ ప్రారంభం.



విశాలాంధ్ర- నాయుడుపేట : మెప్మా ఆధ్వర్యంలో నాయుడుపేట మున్సిపాలిటీ నందు పాత బస్టాండ్ సర్కిల్ వద్ద అంబేద్కర్ విగ్రహం పక్కన శుక్రవారం చైర్పర్సన్ శ్రీమతి కటకం దీపిక చేతులు మీదుగా మెప్మా అర్బన్ మార్కెట్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ రాధమ్మ మాట్లాడుతూ రెండు రోజులు నిర్వహించే అర్బన్ మార్కెట్ నందు పొదుపు సంఘ సభ్యులు తయారు చేసిన వస్తువులు విక్రయించడం జరుగుతుందని, ప్రజలు అందరూ పై ప్రొడక్ట్ నీ కొని ప్రోత్సహించాలని తెలిపారు. రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడు తున్న ఫిష్ కార్యక్రమం క్రింద నాయుడుపేట పరిధిలో రెండు షాపులు మం జూరై ఉన్నాయి అని తెలిపారు. అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకుంటే 60% సబ్సిడీ వర్తిస్తుందని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ తిరుపతి జిల్లాలోనే అత్యధికంగా పి.ఎం.ఎఫ్.ఎం.ఈ. పథకం క్రింద 54 మందికి లోన్స్ ధరఖాస్తు చేయించడం జరిగినది అనితెలిపారు. అనంతరం చైర్పర్సన్ దీపిక మాట్లాడుతూ, మెప్మా సిబ్బంది, ఆర్పీలు ప్రభుత్వ కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేర్చడంలో ఎప్పుడూ ముందుంటారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిటీ మిషన్ మేనేజర్ పెంచలయ్య,టి.ఇ.లు వెంకటరమణ, జయరామ్, సి ఓ ప్రభాకర్,డి.ఈ.ఓ. హర్ష,ఆర్.పి.లు పాల్గొన్నారు.

ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : టాక్ గ్లోబల్ స్టార్ జూనియర్ ఎన్టీఆర్ పుట్టిన రోజు సందర్భంగా సూళ్లూరుపేట పట్టణంలో సియోన్ సినిమా దియేటర్ నందు సింహాద్రి చిత్రాన్ని ప్రదర్శించారు ఈ సందర్భంగా సినిమా హాల్ దగ్గర తారక్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు. కట్టబోయిన వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి బాణాసంచ పేల్చి సంబ రాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు అభిమానులు పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించి జూనియర్ ఎన్టీఆర్ జై జూనియర్ ఎన్టీఆర్ జై అని ఎన్టీఆర్‌కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ ఫ్యాన్స్ వర్కింగ్ ప్రెసిడెంట్ వినోద్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఉపాధ్యక్షులు ప్రశాంత్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ రూరల్ అధ్యక్షులు కిషోర్ మణి ఎన్టీఆర్ అభిమానులు మహిదర్, రాజేష్, గుల్జర్,ఇమ్రాన్,నవీద్,పలని శరత్,సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

ఈత సరదా బీటెక్ విద్యార్థి బలి



విశాలాంధ్ర - చంద్రగిరి: కళ్యాణి ధాంలో సరదాగా ఈత కొట్టడానికి వెళ్లిన మోహన్‌బాబు విశ్వవిద్యాలయంలో మొదటి సంవత్సరం చదువుతున్న ఓ బీటెక్ విద్యార్థి బలయ్యాడు. వివరాలు ఇలా ఉన్నాయి. ప్రకాశం జిల్లాకు చెంది చంద్రగిరి మండలం ఏరంగంపేట సమీపంలో గల ఓ హాస్టల్లో ఉంటూ కె.మనీష్‌రామ్ చౌదరి, మోహన్‌బాబు విశ్వవిద్యాలయంలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతుండగా శనివారం మరో నలుగురు స్నేహి తులతో కలిసి ఐదు మంది హాస్టల్ నుండి వాకింగ్ కంటూ కళ్యాణి డాం బయలు దేరారు. వాకింగ్ అనంతరం కళ్యాణిడాం వద్దు చేరుకొని ఒడ్డున ఐదు మంది కూర్చుని సేద తీరుతున్న సమయంలో ముగ్గురు యువకులు ధాంలో ఈతకు వెళ్లారు. ఇంతలో కాలుజారి నీటిలో పడ్డ మనీష్ రామ్ చౌదరికి ఈత రాకపోవడంతో ఊపిరాడక కొట్టుకుంటూ ఉం డగా స్నేహి తులు ఒడ్డుకు చేర్చి 108కు సమాచారం అందించి అందుబా టులో ఉన్న ద్విచక్ర వాహనంలో ఆసుపత్రికి బయలుదేరారు. మార్గమధ్య మంలో 108 వాహనం ఎదురుగా రావడంతో చికిత్స నిమిత్తం వాహనంలో తిరుపతి రుయ ఆసుపత్రికి తీసుకెళ్లారు. డాక్టర్లు పరీక్షించి అప్పటికే మనీష్ రామ్‌చౌదరి మృతిచెందినట్లు నిర్ధారించారు. మృతదేహాన్ని పోలీసులు శవపరీక్ష నిమిత్తం తిరుపతి ఎస్వీ వైద్యకళాశాలకు తరలించి మనీష్ రామ్ చౌదరి బంధువుల ఫిర్యాదుమేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎన్టీఆర్ జన్మదిన వేడుకలలో టిడిపి నాయకులు, ఎన్టీఆర్ ఫ్యాన్స్ యూత్

విశాలాంధ్ర - పెళ్లకూరు : మండలంలోని పెన్నేపల్లి గ్రామ నందు జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన సందర్భంగా టిడిపి నాయకులు మరియు ఎన్టీఆర్ ఫ్యాన్స్ యూత్ అందరూ కలిసి కేక్ కట్ చేసి ఎన్టీఆర్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. యూత్ ఆధ్వర్యంలో పెన్నేపల్లి రోడ్డు దగ్గర చలివేంద్ర కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఎన్టీఆర్ మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని వారందరూ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ టిఎన్టియుసి అధ్యక్షుడు వెంకట చలపతి మరియు మాజీ సర్పంచ్ ఏడుకొండలు మరియు ఎన్టీఆర్ ఫ్యాన్స్ కేశవులు, కోవూరు హర్ష, కె కుశ్వంత్, జి నవీన్, జి నరసింహ, మహేష్, వంశీ, ధర్మ, వాసు, వంశీ, నవీన్ యూత్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వేదిక్ హెరిటేజ్ కారిడార్ ప్రారంభించిన టీటీడీ ఈవో

విశాలాంధ్ర- తిరుపతి : వేదాల్లోని విజ్ఞానాన్ని భావితరాలకు తెలియజేయడం కోసం శ్రీ వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం వేదిక్ హెరిటేజ్ కారిడార్ ప్రారంభించడం అభినందనీయమని టీటీడీ ఈవో శ్రీ ఎవి ధర్మారెడ్డి అన్నారు. ఎస్వీ వేదిక్ యూనివర్సిటీలో శనివారం ఆయన వేదిక్ హెరిటేజ్ కారిడార్ ను ప్రారంభించారు. ఈసందర్భంగా ఈవో మాట్లాడుతూ, వేదాలు కొన్ని వేల సంవత్సరాల క్రితమే అంతరిక్ష విజ్ఞానం, యాజమాన్య నిర్వహణ, గణితం, ఆరోగ్య సంరక్షణ, యోగ, ఆహారం తీసుకోవాల్సిన విధానం లాంటి దాదాపు 190 అంశాలను కూలంకషంగా వివరించాయన్నారు. వీటి గురించి నేటి తరం వారికి తెలియజేసే ప్రయత్నం చేయడం సంతోషకరమన్నారు. వీటికి సంబంధించి అంశాలతో వేద విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి రచించిన సం ఫాక్ట్స్ ఆఫ్ ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్స్, ఎస్సేస్ ఆన్ ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్స్ అనే రెండు పుస్తకాలను ఈవో శ్రీ ధర్మారెడ్డి ఆవిష్కరించారు .వీటిని వేద విశ్వవిద్యాలయం ప్రచురించింది. మిగిలిన అంశాలపై కూడా పుస్తకాలు రచించి అందుబాటులోకి తేవాలని ఆయన వేదిక్ యూనివర్సిటీ విసిని కోరారు. విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య రాణి సదాశివ మూర్తి మాట్లాడుతూ, వేదాలు యజ్ఞయాగాలు నిర్వహించడం, గృహాలలో సంస్కారాలు చేసుకోవడానికి మాత్రమే పనికి వస్తాయనేది నేటి తరం అభిప్రాయమని తెలిపారు. పూర్వ కాలంలో సమాజానికి కావలసిన అన్ని రకాల అవసరాలు తీర్చడానికి వేదాలు, శాస్త్రాలు ఎంతగానో ఉపయోగపడినట్లు వివరించారు. ఆధునిక జీవన విధానంలో వేద విజ్ఞానం ఏవిధంగా ఉపయోగపడుతుందో తెలియజేయడానికే వేదిక్ హెరిటేజ్ కారిడార్ ఏర్పాటు చేశామని తెలిపారు. నిర్దేత సమయంలో ఎవరైనా వచ్చి ఈ చిత్ర ప్రదర్శనను చూసి, విషయాలను తెలుసుకోవచ్చని చెప్పారు. అనంతరం ఈవో మ్యాన్ (స్క్రిప్ట్) ప్రాజెక్టు మాస ప్రగతిపై సమీక్ష జరిపారు. తిరుపతి, పరిసర ప్రాంతాల్లోని సంస్థలు,వ్యక్తుల వద్ద ఉన్న మ్యాన్ (స్క్రిప్ట్) ను డిజిటైజ్ చేయడానికి చర్యలు తీసుకుని అవగాహన ఒప్పందాలు చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న మ్యాన్ (స్క్రిప్ట్) లను శుభ్రపరచడం, నూనె రాయటం, స్కాన్, డిజిటైజ్ చేసి క్యాటలాగ్స్ రూపొందించి లాకర్లలో భద్ర పరచే పని సంతృప్తి కరంగా సాగుతోందన్నారు . టీటీడీ, సనాతన జీవన ట్రస్ట్ సంయుక్తంగా చేస్తున్న ఈ కార్యక్రమాన్ని మరింతగా సమాజానికి చేరువ చేసేలా పని చేయాలని చెప్పారు. జేఈవో సదాభార్గవి, సనాతన జీవన ట్రస్ట్ అధ్యక్ష్యులు శశిధర్, మ్యాన్ (స్క్రిప్ట్) ప్రాజెక్టు డిప్యూటీ ఈవో విజయలక్ష్మి, విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య రాధేశ్యాం సమీక్షలో పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించిన విద్యార్థికి అభినందనలు

విశాలాంధ్ర - గూడూరు : స్థాపించిన మొదటి సంవత్సరంలోనే రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించిన శ్రీ వివేకానంద కోచింగ్ సెంటర్ విద్యార్థిని నమ్రతను విఎస్ఆర్ పాఠశాల అధినేత బాలకృష్ణంరాజు అభినందించారు. గూడూరు పట్టణంలోని శ్రీ వివేకానంద కోచింగ్ సెంటర్ విద్యార్థులు శనివారం విడుదలైన పాలీసెట్ ఫలితాలలో విజయ దుంధుబి మోగించారు. పరీక్షకు 24 మంది హాజరు కాగా 24 మంది ఉత్తీర్ణులయ్యారు. అత్యధికంగా నమ్రత అనే విద్యార్థి 94 మార్కుల సాధించి రాష్ట్రస్థాయిలో ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా విద్యార్థినిని విఎస్ఆర్ పాఠశాల అధినేత బాలకృష్ణ రాజు అభినందించారు. నమ్రత జీవితంలో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. అనంతరం నమ్రతకు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోచింగ్ సెంటర్ ప్రతినిధులు మల్లికార్జున, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణే ధ్యేయం : కమిషనర్



విశాలాంధ్ర - గూడూరు : పట్టణంలోని పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా గూడూరు పురపాలక సంఘం పరిధిలో మేరా లైఫ్ మేరా స్వచ్ఛ షహర్ కార్యక్రమంలో భాగంగా రెడ్యూస్, రీ యూస్, రీ సైకిల్ కార్యక్రమాన్ని శనివారం మాళవ్యనగర్ సెంటర్ పాత 18వ వార్డు సచివాలయంలో మున్సిపల్ కమిషనర్ తోట సాయినాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో స్థానికంగా ప్రతి వార్డు సచివాలయంలో 30-ఆర్ఆర్ఆర్ సెంటర్లు ఏర్పాటు చేశామన్నారు. ఆయా ఏరియాలో 20వ తేదీ నుండి జూన్ 5 పర్యావరణ దినోత్సవం వరకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ సెంటర్లలో ఇళ్లల్లో నిరుపయోగంగా ఉన్న దుస్తులు, బూట్లు, చెప్పులు, పరుపులు, పుస్తకాలు, బ్యాగులు, పిల్లలు ఆడుకునే బొమ్మలు, పాత సైకిళ్లు, మంచాలు, చక్కటేబుళ్లు, ఎలక్ట్రికల్ ఇతర పరికరాలు, సామాగ్రిని అందిస్తే వాటిని అవసరం ఉన్న ఇతరులకు అందిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని గూడూరులోని పట్టణ పురప్రజలు అందరు సద్వినియోగం చేసుకోనవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్ ఛార్జ్ శానిటరీ ఇన్ స్పెక్టర్ దీనరాజు, మున్సిపల్ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

మాదిగలను గుర్తించిన పార్టీలకే మద్దతు: ఎన్ఎంఆర్పీఎస్

విశాలాంధ్ర - గూడూరు : మాదిగలకు ప్రాధాన్యత ఇచ్చే పార్టీలకే మద్దతు ఇస్తామని ఎన్ఎంఆర్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదూరు రత్నం అన్నారు. శనివారం గూడూరు జాతీయ రహదారి సమీపంలోని ఆషిక్ గ్రాండ్ హెూటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగలకు రాజ్యాధికారం కల్పించి వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. 1978-1999 వరకు మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి మాదిగలకు రాజకీయ భిక్ష పెట్టి, గూడూరు అసెంబ్లీ స్థానాన్ని వరుసగా మాదిగలకు ఇచ్చారని గుర్తు చేశారు. ఆయన మాదిగలకు ఇచ్చిన ప్రాధాన్యత మరిచిపోలేమన్నారు. 1999 నుండి ఎవరు మా మాదిగలకు సరైన ప్రాధాన్యత ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో గూడూరు ఎమ్మెల్యే, తిరుపతి ఎంపీ, ఎమ్మెల్సీ సీట్లు మాదిగలకు కేటాయించాలన్నారు. ఎవరైతే మాదిగలకు అధిక ప్రాధాన్యత ఇస్తారో వారికే నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ గూడూరు ఎమ్మెల్యే స్థానాన్ని, తిరుపతి పార్లమెంటు స్థానాన్ని మాదిగలకు కేటాయించారని వారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పరిసిపోగు శ్రీనివాసులు సూచనల మేరకు గ్రామ, జిల్లా స్థాయి నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ కమిటీలు ఏర్పాటు చేస్తున్న క్రమంలో శనివారం నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధిగా మల్లవరపు కోటేశ్వరరావు, జిల్లా కళామండలి అధ్యక్షులుగా చనుమూరు క్రాంతిని నియమించినట్లు తెలిపారు. నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ సలహాదారు చిగురుపాటి పవన్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యవస్థాపధ్యక్షులు సూచనలతో ఎన్ఎంఆర్పీఎస్ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. నూతనంగా ఎంపికైన నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ జిల్లా కళామండలి అధ్యక్షులు చనమూరు క్రాంతి మాట్లాడుతూ నా మీద నమ్మకంతో నన్ను ఎన్నుకున్న ఆదూరు రత్నంకి ధన్యవాదాలు తెలుపుతున్నానని, అదేవిధంగా నా ఆట, మాట, పాటలతో మాదిగలలో చైతన్యం తీసుకొస్తానన్నారు. జిల్లా అధికార ప్రతినిధి మల్లవరపు కోటేశ్వరరావు మాట్లాడుతూ తనకు ఈ పదవి ఒక అలంకరణ కాకుండా బాధ్యతగా ఉంటానని, జిల్లా అధికార ప్రతినిధిగా నియమించిన ఆదూరు రత్నంకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ సానుభూతిపరుడు బైరప్ప, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గోవిందు శంకరయ్య, జగదీష్, ప్రసాద్, దయాకర్, వెంకటరమణ, కోటి తదితరులు పాల్గొన్నారు.

ఫలించిన అక్రమార్కుల ప్రయత్నాలు

విశాలాంధ్ర - బాలాయపల్లి : బాలాయపల్లి వెలుగు కార్యాలయం పరిధిలో గల బాలాయపల్లి క్లస్టర్ పరిదిలో గతంలో పనిచేస్తున్న సిసితో పాటు కొందరు విఓఎలు పలు అక్రమాలకు పాల్పడి 28 లక్షలు స్వాహా చేశారని ఉన్నతాధికారుల విచారణతో బట్టబయలు కావడంతో సిసి ని తొలగించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో అక్రమాలు బయట పడటానికి కొత్తగా వచ్చిన సిసి నే కారణమని భావించిన తొలగించబడిన సిసి తో పాటు విఓఎలు కొత్తగా వచ్చిన సిసి ని టార్గెట్ చేస్తూ తొలగించబడిన ఒక్క విఓఎ సిసి ఫోన్ ను లాక్కుని వెళ్లడంతో సిసి తన పోన్ ను తిరిగి లాక్కోవడాన్ని కొందరు విఓఎలు సెల్ ఫోన్లో చిత్రీకరించి విఓఎ పట్ల అసభ్యంగా ప్రవర్తించాడని ఉన్నతాధికారులు.. పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే జిల్లా స్థాయి అధికారులు అక్రమార్కులకు అండగా నిలిచి గతంలో ఉద్యోగాలు ఇప్పిస్తానని నిరుద్యోగులను మోసం చేసి లక్షలు దిగమింగిన సంఘటలో సస్పెండైన ఓ వ్యక్తి ని వెంకటగిరి ఏరియా కో ఆర్డినేటర్ గా నియమించి విచారణ భాధ్యతలను అప్పచెప్పడంతో ఏ గూటి పక్షులు ఆ గూటికి చేరుతాయి అన్న చందాన అందరూ ఏకమై ఏక పక్షంగా రహస్యంగా విచారణ జరిపి తొలగించబడిన సిసి ని తన కారులో ఎక్కించుకుని వెళ్లారంటే వీరి కుట్ర ఇట్టే అర్థమవుతుంది. అన్నీ తెలిసిన ఉన్నతాధికారులు ఎలాంటి అక్రమాలు దోపిడీ కి పాల్పడని సిసి ని నెల్లూరు వెలుగు కార్యాలయానికి సరెండర్ చేయడం పై పొదుపు సంఘాల సభ్యులు ప్రశ్నిస్తున్నారు.నిజాయితీగా ఉండడం నేరమేనా. లక్షలు, కోట్లు స్వాహా చేస్తున్న ఈ రోజుల్లో నిజాయతీగా ఉండడంతో పాటు రూపాయి ఆశించకుండా పనిచేయడం కత్తిమీద సాములా మారిందనే బాలాయపల్లి లో జరిగిన ఘటన చూస్తే అర్థమవుతుంది. వెలుగు ద్వారా పేదలకు చేరాల్సిన నిధులను దిగమింగారని బట్టబయలు కాగా సిని ని సస్పెండ్ చేసి విఓఎలపై ఎలాంటి చర్యలు చేపట్టకుండా చేతులు దులుపుకున్న అధికారులు ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదని తెలిసి ఓ సిసి ని సరెండర్ చేయడంలోని ఆంతర్యం ఏమిటో ఏమేర చేతులు మారి ఉంటాయో ఇట్టే అర్థమవుతు ఉంది.ఏది ఏమైనా నిజాయితీగా పనిచేసినందుకు ఓ సీసీ బలైన సంఘటన బాలాయపల్లి మండలం లో చోటుచేసుకున్న తీరును పరిశీలిస్తే అక్రమార్కులకే ఉన్నతాధికారులు అండగా నిలుస్తున్నారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

నేడు శ్రీకాళహస్తిలో టీడీపీ బీసీ నేతల ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ లో ఈ నెల 21వ తేదీ ఆదివారం 9.30గంటలకు తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంటు స్థాయి బీసీ విభాగం నేతల ఆత్మీయ సమావేశం జరుగుతుందని ఆ పార్టీ నేతలు తెలిపారు. ఈ మేరకు వారు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సమావేశానికి తిరుపతి పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజక వర్గాల ఇన్చార్జిలు, రాష్ట్ర, తిరుపతి పార్లమెంటు పరిధిలోని బీసీ కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర పార్లమెంట్ సాధికార కమిటీ కన్వీనర్లు, మెంబర్లు, రాష్ట్ర బీసీ కమిటీ కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, మండల బీసీ సెల్ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, తెలుగుదేశం పార్టీ బీసీ విభాగ నాయకులు తప్పకుండా హాజరు కావాలని వారు విజ్ఞప్తి చేశారు.

విశ్వం స్కూల్‌లో "ప్రపంచ తూనికలు కొలతల దినోత్సవం"

విశాలాంధ్ర- తిరుపతి : తిరుపతి విశ్వం టాలెంట్ స్కూల్ సమావేశ మందిరము నందు వినియోగ దారుల సమాచార కేంద్రం ఆధ్వర్యంలో " ప్రపంచ తూనికలు కొలతల దినోత్సవం" నిర్వహించ బడినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న తిరుపతి తూనికలు కొలతల శాఖ ఇన్స్పెక్టర్ మల్లేశ్వర్ మాట్లాడుతూ తూనికలు కొలతలలో మోసాల వల్ల, వినియోగదారులు తగిన విలువైన వస్తువులు పొందలేక నష్టపోతు న్నారు, అలా మోసాలు ,నష్టాలు జరగకుండా వినియోగదారుల రక్షణ కోసం ప్రత్యేకంగా ప్రవేశ పెట్టిన తూనికలు కొలతల చట్టమని ఈ చట్ట ప్రకారము ఎం.ఆర్.పి. ధర కన్నా అధికంగా అమ్మినా, తూకం తక్కువగా ఉన్న ఆ వ్యాపారికి జరిమానా తో పాటు జైలు శిక్ష విధించే అవకాశం ఉందని, ప్రతి ఒక్కరు నష్ట పోకుండా ఉండాలని ఏవైనా ఫిర్యాదులు ఉంటే ఈ టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 4202 చేస్తే తగిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా వినియోగదారుల సంఘ అధ్యక్షులు, పి రాజారెడ్డి మాట్లాడుతూ మనదేశంలో తూనికలు కొలతల చట్టం 1976 నుండి అమలులోకి వచ్చినప్పటికీ, నేటికీ అనేకమార్పులతో వినియోగదారుల సాధికారతను సమకూర్చడం మరియు వినియోగదారుల హక్కులు, విధులపై అవగాహన పెంపొందించడమే,ఈ చట్ట ప్రధాన బాధ్యత అని, విశిష్టమైన ఈ చట్టాన్ని అవగాహనతో చైతన్యవంతులై సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విశ్వం విద్యా సంస్థల అకడమిక్ డైరెక్టర్ ఎన్.విశ్వచందన్ రెడ్డి మాట్లాడుతూ వినియోగదారులు కొన్న ప్రతి వస్తువు కు ప్ర బిల్లు అడిగి తీసుకోవాలని, అన్యాయం జరిగినప్పుడు అప్పటికి అప్పుడే ప్రశ్నించే తత్వం అలవాటు చేసుకొని న్యాయం పొందవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వినియోగదారుల సంఘం జిల్లా కార్యదర్శి ఎం.శ్రీనివాసులు,దేవేంద్ర , సబితా, తదితరులు పాల్గొన్నారు'.

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

త్వరలోనే మిస్టరీ మంటలు చేదిస్తాం, ఎవ్వరు అధైర్య పడకండి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - చంద్రగిరి: మిస్టరీ మంటలతో భయం భయంగా గడుపుతున్న చంద్రగిరి మండలం కొత్త శానంబట్లలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ వెంకట రమణారెడ్డి, అదనపు ఎస్పీ వెంకట్రావు, డీఎస్పీ యశ్వంత్ శనివారం పర్యటించారు. మిస్టరీ మంటలపై గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే మిస్టరీని ఛేదిస్తాం, ఎవ్వరూ అధైర్య పడకండని ఎమ్మెల్యే చెవిరెడ్డి గ్రామస్తులకు ధైర్యం చెప్పాడు. గ్రామంలో పోలీసుల పహారా కొనసాగుతూ నే వుందని నిందితులు ఎవ్వరు, ఎందుకు చేస్తున్నారో త్వరలో బయటకు వస్తుంది. ఫోరెన్సిక్ ల్యాబ్ నుంచి రిపోర్టులు రాగానే రహస్యం బట్టబయలు అవుతుంది, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం నుండి సాంకేతిక పరిజ్ఞానం, వాతావరణ నిపుణులు, రసాయన శాస్త్ర విభాగాలకు చెందిన నిపుణులు, కూడా వచ్చారని ఎవ్వరికి ఏ ఇబ్బంది వచ్చినా ఆదుకుంటానని ఎమ్మెల్యే చెవిరెడ్డి భరోసా ఇచ్చారు. క్షుద్రపూజలు చేశారన్న మాటలు ఎవ్వరు చెప్పినా నమ్మవద్దన్నారు. అకస్మాత్తుగా మంటలు ఎందుకు వస్తున్నాయో తెలుసుకు నేందుకు అన్ని రకాలుగా ప్రయత్నిస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్ వెంకటరమణా రెడ్డి ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు వచ్చిన ఎమ్మెల్యే చెవిరెడ్డికి గ్రామస్థులు ఆత్మీయ స్వాగతం పలికారు. ఆర్డీవో కనక నరసా రెడ్డి, సీఐ ఓబులే సు, ఎస్సైలు వంశీధర్, హిమబిందు, ఎమ్మార్వో శిరీష, వైకాపా నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆర్ఆర్ఆర్ సెంటర్లను వినియోగించుకోండి: కమిషనర్

విశాలాంధ్ర - నాయుడుపేట : నాయుడుపేటలో మేరీ లైఫ్ మేరీ స్వచ్ఛ షహార్ కార్యక్రమం క్రింద రెండు ఆర్ ఆర్ ఆర్ కేంద్రాలను నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు చైర్పర్సన్ కటకం దీపిక, వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి లతో కలిసి ప్రారం భించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ నాయుడుపేట పట్టణ పరిధిలో పాత తాసి ల్దార్ కార్యాలయం వద్ద ఒక సెంటర్, స్వర్ణముఖి నది ఒడ్డున ఉన్న మున్సిపల్ షెడ్ ల వద్ద మరొక సెంటర్ ఏర్పాటుచేసామనిఅన్నారు.రాష్ట్రకేంద్ర ప్రభుత్వాల ఉమ్మడి లక్ష్యంతో ఈకార్యక్రమం కొనసాగుతుందని ఆయన తెలి పారు. పట్టణ ప్రాంత ప్రజలు తమకు ఉపయోగం లేని వస్తువులను శానిటరీ సిబ్బందికి అందజేస్తే, వారు ఈకేంద్రం వద్ద ఆ వస్తువులను ఉంచుతామని తెలిపారు. రీసైక్లింగ్‌కి ఉపయోగపడే వస్తువు లను రీసైకిలింగ్‌కి పంపుతామని, తెలిపారు. ఇంకెవరికైనా ఉప యోగపడే వస్తువులను వారికి ఉచి తంగా అందజేస్తామని తెలిపారు. దీని ద్వారా పట్టణం నందు పరిశుద్ధ వాతావరణం ఏర్పడు తుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ పాపారెడ్డి చంద్రారెడ్డి,నాయుడుపేటమున్సిపాలిటీపరిధిలోఉన్నశానిటరీసెక్రటరీలు,సానిటరీసిబ్బందిపాల్గొన్నారు.

ప్రశాంతంగా సాగిన మండల సర్వసభ్య సమావేశం

మండల అభివృద్ధిపై అన్ని శాఖల అధికారులతో చర్చ



విశాలాంధ్ర : యర్రావారిపాళ్యం : మండలంలోని వెలుగు సమాఖ్య కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సమావేశంలో మండల అభివృద్ధిపై చర్చించారు. అభివృద్ధిపై కేటాయించిన పనుల స్థితిగతుల గురించి చర్చించుకున్నారు. మండలంలో ఇంకా చేయవలసిన అభివృద్ధి పనులపై ప్రతిపాదనలు ఆమోదించారు. బుధవారం నుండి ఎమ్మెల్యే ఆదేశాలు మేరకు ఉచిత (వైద్య శిబిరాన్ని) మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అమర్నాథ్, జడ్పిటిసి కరుణాకర్ రెడ్డి, తలకోన ఆలయ మాజీ చైర్మన్, మాజీ ఎంపీపీ రేవతిరెడ్డప్ప రెడ్డి మండల ప్రత్యేక ఆహ్వానితులు చంగల్ రెడ్డి, తాసిల్దార్ దస్తగిరయ్య, ఏపీవో ఆశ రాణి,ఎంపీపీ శివలక్ష్మి, ఎంపీటీసీలు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

వీఆర్వోలు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలి

సమీక్షా సమావేశంలో సత్యవేడు తహసిల్దార్ శ్రీదేవి



విశాలాంధ్ర- సత్యవేడు: ప్రతి వీఆర్వో ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని సత్యవేడు తహసిల్దార్ శ్రీదేవి స్పష్టం చేశారు. శనివారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో పలు అంశాలపై ఆమె సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ శ్రీదేవి మాట్లాడుతూ వీఆ ర్వోలు వారి పనితీరును మెరుగుపరుచు కోవాలన్నారు. బాధ్యతను నిర్వర్తించడంలో ఆటోగ్రాఫ్గా మారితే చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. పని వేళల్లో సంబంధిత విఆర్వోలు సచివాలయంలో ఉండి ప్రజల నుంచి వచ్చే సమస్యలను పరిష్కరించాలన్నారు. ఇందుకు సంబంధించిన స్టేట్మెంట్లో నమోదు చేయడంలో జాప్యం జరిగితే కుదరదు అన్నారు. స్పందన ద్వారా వచ్చే సమస్యలను అప్పటికప్పుడే పరిష్కారం చూపాల న్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో భూ ఆక్రమణలపై ఓకన్నేసి ఉంచాల్సిన బాధ్యత వీఆర్వోలుపై ఉన్నట్టు ఆమె గుర్తు చేశారు. అలాగే అక్రమ మైనింగ్ కార్యకలాపాలపై ఎప్పటికప్పుడు సమాచారం అందించాల న్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదన్నారు. పనిచేయని వీఆర్వోలకు ఇక్కడ స్థానం లేదని ఆమె తేల్చి చెప్పారు. ప్రతి వీఆర్వో క్షేత్రస్థాయిలో పర్యటిస్తేనే వాస్తవాలు తెలుస్తుందన్నారు. ముటేషన్కు సంబంధించిన దరఖాస్తులను నాలుగు రోజుల లోపల క్లియర్ చేసి తమ టేబుల్ పైకి పెట్టాలన్నారు. ఇంటి స్థలాలు పొజిషన్ పత్రం మంజూరుకు సంబంధించి హౌసింగ్ శాఖ అందించిన జాబితా మేరకు అర్హులను గుర్తించి జాబితాను అందజేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో రెవెన్యూ డిటి వెంకటేశ్వర్లు,వీఆర్వోలు ఇళయరాజ,నాగార్జున,భార్గవ్,నితీష్ కుమార్,రాఘవ,శేఖర్, మధు, సురేష్,రమేష్,విక్రాంత్ తదితరులు పాల్గొన్నారు.

నేడు సత్యవేడు విఎంకే కళ్యాణ మండపంలో వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు విఎంకే కళ్యాణ మండపంలో మే 21వ తేదీ ఆదివారం వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ప్రముఖ ఆడిటర్,టిడిపి రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి రోశయ్య పేర్కొన్నారు.ఆదివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు వ్యక్తిత్వ వికాసం పై శిక్షణ కొనసాగుతుందన్నారు.పశ్చిమ రాయలసీమ జోన్ ఆధ్వర్యంలో ప్రముఖ సైకాలజిస్ట్, వ్యక్తిత్వ వికాసనిపుణులు డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు ఈ శిక్షణ ఇవ్వనున్నట్టు ఆయన చెప్పారు.శిక్షణలో ముఖ్యంగా మనసుని సత్తివంతముగా మార్చుకోవడం ఎలా? ఒక వ్యక్తి తానున్న స్థానం నుంచి అత్యున్నత స్థానానికి చేరుకోవడం ఎలా? మానసికంగా ఆర్థికంగా ఎదురయ్యే సమస్యలను ఎలా అధిగమించాలి తదితర అంశాలపై వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు వివరించడం జరుగుతుందన్నారు. శిక్షణకు 200 మంది వరకు అవకాశం ఉంటుందన్నారు.వీరందరికీ ఉచిత భోజనం,మెటీరియల్, సర్టిఫికెట్లు అందజేయడం జరుగుతుందన్నారు.

23 నుంచి బంగారమ్మ జాతర

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి అనుబంధంగా శ్రీకాళహస్తి పట్టణం బంగారమ్మకాలనీలో వెలసిన బంగారమ్మ ఆలయంలో ఈ నెల 23, 24వ తేదీల్లో జాతర నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కేవీ సాగర్ బాబు తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రెండు రోజుల పాటు జరిగే బంగారమ్మ జాతరలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

మే 24న రూ.300/- ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటా విడుదల

విశాలాంధ్ర - తిరుమల : తిరుమల శ్రీవారి దర్శనార్థం విచ్చేసే భక్తుల సౌకర్యార్థం రూ.300/- ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లకు సంబంధించిన జూలై, ఆగస్టు నెలల కోటాను మే 24న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్ లైన్ లో విడుదల చేయనుంది. భక్తులు ఈ విషయాన్ని గమనించి టీటీడీ వెబ్‌సైట్ https://tirupatibalaji.ap.gov.in లో దర్శన టికెట్లు బుక్ చేసుకోవాలని కోరడమైనది.

రాజా మృతి దేహం లభ్యం



విశాలాంధ్ర -చిట్టమూరు:నాయుడుపేట మండలం మిట్టకండ్రిగ తెలుగు గంగ కాలవలో కొట్టుకొచ్చిన ఆటో మెకానిక్‌రాజ మృతి దేహం శనివారం చిట్టమూరు మండలంలోని యాకసిరి హద్దులోని తెలుగు గంగ కాలవలో లభ్యమైనట్లు స్థానికులు తెలిపారు, శుక్రవారం సాయంత్రం ఆటో మెకానిక్ రాజా తన స్నేహితులతో కలిసి మిట్టకండ్రిగ వద్ద తెలుగు గంగ కాలువలో ఈతకేల్లగా నీరు ఉధృతంగా ప్రవహించడంతో రాజా నీటిలో కొట్టుకునిపోయారు చుట్టుపక్కల వారు స్నేహితులు తెలు గు గంగ కాలంలో వెతకగా రాజా ఆచూకీ దొరకకపోవడంతో శనివారం ఉదయం నాయుడు పేట పోలీస్ సిబ్బంది,ఫైర్ సిబ్బంది రాజా బంధువులు,స్నేహితులు అక్కడనుండి మూడు కిలోమీటర్ల దూరం గజ ఈతగాళ్లతో వెతికించగా యాకశిరి తెలుగు గంగ కాలువ ముళ్ళపోదల్లో రాజా మృతి దేహం లభ్యమయిందిరాజాస్వస్థలంనాయుడుపేటలోని లోతు వాణిగుంట ఆయనకు భార్య ఇద్దరు ఆడపిల్లలు కలరు రాజా మృతి దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.